ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126
Regd. No. H/SD-6
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుండి
క్యాబులర్ 249 సెం. మీ. వరకు సింగిల్ కాలమ్ 18 4.40
కంట్రాక్టు 250 సెం. మీ. 12 నెలలకు 2.20
తంపెనీ డెండర్లు, కోర్టు నోటీసులు 5.50
తంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ. 4.40
ప్యానల్స్, క్యాబులర్ 22.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు 27.50
(నర్‌బార్డి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

కొనుగోలుకు, దార్యానికి సంప్రదింపుల గుర్తుంచుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్
తయారుచేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 కవాడిగూడ, సికిందరాబాద్-3. ఫోన్: 77757

సంపుటి : 15 సంచిక 108 • సికిందరాబాద్ 19—1—1975 ఆదివారం • 6 పేజీలు : 18 పైసలు

రేవు కార్మికుల నాయకులతో నేడు తిపాఠీ చర్చలు

సమ్మె పరిష్కారానికి ఒప్పందం కుదరవచ్చునని ఉభయవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ జనవరి 18 (పి టి ఐ)

వేతనాల హెచ్చింపును కోరుతూ రేవు కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెను పరిష్కరించడానికి కార్మిక నాయకులు రేపు షిప్పింగ్, రవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠితో జరుపనున్న చర్చలో మరిన తమ పయత్నాలు కొనసాగిస్తారు

శ్రీ దృష్ట్యా అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్ కులకర్ణి తదితర నాయకులు నేటి రాత్రి బొంబాయినుండి ఢిల్లీ వచ్చారు

రేవు కార్మికుల సమస్యల ఏర్పడిన పరిస్థితి, ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి నేటి సదయం రాజకీయ వ్యవహారాల మంత్రివర్గ కమిటి చర్చించింది

రేవు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేసిన ప్రతిపాదన సవ్యమైనదిగానే ఉన్నదనీ, కార్మిక నాయకులే సవ్యమైన ధోరణిని అవలంబించవలసియున్నదనీ అభిజ్ఞప్తి వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ సమ్మె పరిస్థితిపై తదనంతర చర్యలు తీసుకొనుటయేగాక కార్మిక నాయకుల వైఖరిని కూడా మరొక్కసారి పరిశీలించాలని ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

రేవు జరిగే చర్చలలో పాల్గొనడానికై శ్రీ పస్ తర్. కులకర్ణి బొంబాయి నుండి శ్రీ మనోహర్ కొట్వాల్, డాక్టర్ శాంతిపటేల్ నేటి రాత్రి ఢిల్లీకి వచ్చారు.

మద్రాసు నుండి శ్రీ ఆంధోనిపిళ్ళై, నిజాభపట్టణం నుండి శ్రీ టి దర్మారావు కొచ్చిన్ నుండి శ్రీ ఎమ్ కె రామవన్, గోవానుండి శ్రీ ఎ ఖాన్, పరదీప్‌నుండి శ్రీ నిషామతకు తియాలకూడా ఈ చర్చలలో పాల్గొనడానికై ఢిల్లీకి వస్తున్నారు.

సమాఖ్య కార్యదర్శి శ్రీ ముఖన్ దత్తర్జీ ఢిల్లీ చేరుకున్నారు

ఈ సందర్భంగా శ్రీ కులకర్ణి నేడొక పకటన చేస్తూ ప్రభుత్వంతో ఆమోదయోగ్యమైనఒప్పందం కుదుర్చుకొనడానికై పయత్నిస్తామనీ, అది సాధ్యం కాని పక్షంలో సమ్మె కొనసాగుతుందనీఅన్నారు

షిప్పింగ్‌మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి పంపిన ఆహ్వానం దృష్ట్యా చర్చలకై ఈ కార్మిక నాయకులందరూ ఢిల్లీకి చేరుకున్నారు

సమ్మె వలితంగా రేవు కార్యక్రమాలు స్తంభించిపోయిన దృష్ట్యా వివిధ రేవుల లోనూ ఓడలనుండి ఆహార దాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకొనడానికై ప్రాంతీయ సైన్యం దళాలను నియోగించారు

కలకత్తా రేవులో 9 వందల మంది, బొంబాయి రేవులో 2 వందల మంది ప్రాంతీయ సైన్యం సైనికులు పని చేస్తున్నారు

వివిధ రేవులవద్ద మొత్తం 191నౌకలు దిగుమతి కొరకాయాలు లేక నిలచిపోయి వున్నాయి

కలకత్తా, బొంబాయి, కాండ్లా, మద్రాసులలో పనులకు హాజరుకావాలని భయపడ్డ రేవు కార్మికులను మిగతావారు భయపెట్టే చర్యలు తీసుకున్నట్టు తెలియవచ్చిందని ప్రభుత్వ అధికార ప్రతినిధి చెప్పారు.

పోర్టుల అధికారులు తమ తమ పోర్టులలోని పరిస్థితుల దృష్ట్యా అవసర చర్యలు తీసుకొనడానికై ప్రభుత్వం అదేశాలు పంపింది

కలకత్తారేవులో నేడొక ఆహారధాన్యాల నౌక నుండి సరుకులకు దిగుమతి చేశారు రేవు మరిరెండు నౌకల నుండి దిగుమతి చేసుకుంటాయి

జాతీయ స్వచ్ఛంద సేవాదళం సహాయాన్నికూడా తీసుకొంటున్న దృష్ట్యా రేవు రెండు ఆయిల్ టాంకర్ నౌకలనుండి కూడా దిగుమతి కార్యక్రమాలను పూర్తి చేయనున్నట్లు తెలుస్తున్నది

కాండా రేవులో ఒక ఆయిల్ టాంకరు నుండి, ఒక ఆహారధాన్యాల నౌక నుండి విత్తన, నేడుకూడా సరుకుల దిగుమతి కార్యక్రమాలు కొనసాగాయి.

నిజాభపట్టణం రేవులో నేడు ఒక ఆయిల్ టాంకర్‌నుండి సరుకు దిగుమతి చేసుకున్నారు మద్రాసు రేవులో రేవు ఒక ఆయిల్ టాంకరు నుండి సరుకు దిగుమతి చేసుకుటారు.

దేశంలోని అన్ని ప్రధాన రేవుల నిర్వహణ ద్వారా సాలు కు 30 కోటు

(మిగతా 2వ పేజీలో)

దేశీయాంగ మంత్రి అస్సామ్ పర్యటన

షిల్లాంగ్, జనవరి 18 (పి.టి.ఐ)

దేశీయాంగ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడు అస్సామ్‌లోని తబూవా సమీపవగల విమాన శయానికి వచ్చారు ఈశాన్యమండల రాష్ట్రాలలో ఆయన అధికారులతోపాటు పర్యటిస్తారు. ఆయన షిల్లోలికంగా ఉన్న మేఘాలయ సైనం సందర్శిస్తారు. అస్సామ్ రాష్ట్ర హోమ్ మంత్రి ఆయనకు స్వాగతం చెప్పారు

దండకారణ్య ప్రాజెక్టు ఉద్యోగుల ఆందోళన

జగదల్‌పూర్, జనవరి 18 (హి.స)

అపరిష్కృతంగా వున్న తమ సమస్యలకు సత్వరపరిష్కారాన్ని కోరుతూ దండకారణ్య ప్రాజెక్టు ఉద్యోగుల సంఘం తమ ఆందోళనను తీవ్రతరం చేయ నిశ్చయించింది.

గత 89 రోజులుగా సాగిస్తున్న ధిలే నిరాహార దీక్షల తదనంతర చర్యగా నిన్న పలుచోట్ల మూకుమ్మడి నిరాహార దీక్షలు జరిపారు జగదల్‌పూర్ కొండగామ, పాలంపోర్, ఉల్నార్ కోట, మల్కాన్‌గిరి అంబాగూడాలలో ఈ నిరాహార దీక్షలు జరిగాయి.

జనవరి 26న కోరాపుట్‌లో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభించాలని ఈ సంఘం నిశ్చయించింది.

272 పాయింట్లమేర కరవుభత్యం నగదు రూపంలో చెల్లింపు

సిబ్బంది ప్రతినిధులతో చర్చలలో కేంద్రప్రభుత్వం అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 18 పిటిఐ

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మూడు దపాలుగా పెరిగిన కరవుభత్యం బాకీలను 1975 జనవరి ఒకటవ తేదీనుండి నగదు రూపంలోనే చెల్లింపగలరని సిబ్బంది సమాఖ్యకు ప్రభుత్వం హామీ ఇచ్చినదని సిబ్బందిసంగాలపై మాఖ్య నేడు జారీచేసిన పత్రికా పకటనలో పేర్కొన్నారు

ఇదుకు సంబంధించిన లాంఛనప్రాయపు నిర్ణయాన్ని తువెల 2 వ తేదీలోగా ప్రకటిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎస్ ఎం. బనర్జి నాయకత్వాన 15 మంది సమాఖ్య ప్రతినిధులు కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో నేడు ఐదు దఫాలుగా పెరిగిన కరవుభత్యం చెల్లింపును గూర్చి చర్చించిన అనంతరం ఈ పత్రికా పకటన జారీచేశారు. మంత్రి ఇచ్చిన హామీని పురస్కరించుకొని సిబ్బంది ఆందోళన కార్యక్రమాన్ని ఉపసంహరించుకున్నట్టు కూడా ప్రకటించినది.

నేటి చర్చలకు న్యాయివేదు సెక్రటరీ శ్రీ పాండే ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. వీ. రే సంయుక్త కార్యదర్శి నాయర్ కూడా హాజరైనారు.

కరవుభత్యం బాకీలు 272 పాయింట్ల మేరకు అనగా మూడు దపాలుగా పెరిగిన మొత్తాన్ని 1975 జనవరి 1వ తేదీ నుండి నగదు రూపంలోనే చెల్లిస్తారు. 1974డిసెంబర్ 31వ తేదీ వరకు రావలసిన బాకీ మొత్తాన్ని సిబ్బంది ప్రావిడెంటుఫండ్ ఖాతాలో జమచేస్తారు 1975 జూన్ 30వ తేదీ తరువాత సిబ్బంది ఈ మొత్తాన్ని తీసుకోవచ్చు

1975మార్చి మధ్య కేంద్ర ప్రభుత్వ సిబ్బంది పతినిధులతో చర్చలు ప్రారంభమౌతాయి. మూడవ వేతన సంఘం సిఫారసుల పకారం వేతనాల హెచ్చింపును గూర్చి 1974 డిసెంబర్ నుండి 1974 డిసెంబర్ 1 నుండి పెంచిన కరవుభత్యం చెల్లింపును గూర్చి ఈ సమావేశంలో చర్చిస్తారు

పధాని శ్రీమతి ఇందిరాగాంధీ విదేశీ పర్యటన నుండి తిరిగిరాగానే ఈ అంశాలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటిస్తారని కూడా శ్రీ జగజీవన్‌రామ్ హామీ ఇచ్చారని ఆ ప్రకటనలో వివరించారు.

యుగోస్లావియాలో చవాన్ పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 18

యుగోస్లావియా ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి చవాన్ ఈ నెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆ దేశంలో పౌహార్ద పర్యటన జరుపుతారు

భారత రష్యాల మధ్య అదనంగా సరుకు రవాణాకు ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 18 (పి టి ఐ)

1975వ సంవత్సరంలో భారత-సోవియట్ దేశాలమధ్య అదనంగా లక్షా 20 వేల టన్నుల సరుకుల రవాణాకు వుద్దేశించిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

సోవియట్ ప్రతినిధివర్గం నాయకులు శ్రీ పుపకోవ్. మన నౌకాయాన మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జోషి ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు.

మంత్రులు, అధికారులకు గవర్నర్ విందు

హైదరాబాద్ జనవరి 18 (పి టి ఐ)

రాష్ట్ర గవర్నర్ శ్రీ బండారాయ్ దేశాయ్ పదవీ విరమణ చేసున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ప్రభుత్వ కార్యదర్శులు, శాఖాధిపతులు ఇతర ఉన్నతాధికారులకు నేటి సాయంత్రం రాజ్‌భవన్‌లో విందు చేసారు.

కాశ్మీర్‌పై చర్చల పరోగతి పట్ల షేక్ అబ్దుల్లా హర్షం

జమ్మూ, జనవరి 18 (పిటిఐ)

కాశ్మీర్ భవితవ్యం గురించి కేంద్ర నాయకులతో తనచర్చలపట్ల షేక్‌అబ్దుల్లా ఆశాభావం వ్యక్తపరిచారు "ఈ చర్చలు పురోగమిస్తున్నాయనీ, నిరాశ అనవసరమనీ" షేక్ అబ్దుల్లా నేడిక్కడ అన్నారు

న్యూఢిల్లీ నుండి ఇక్కడికి తిరిగివచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కాశ్మీర్ సమస్యపై అంగీకారం కుదిరినదన్న పతికా వార్తలపై వ్యాఖ్యానించవలసిందని కోరగా "ఇవన్నీ ఊహాగానాలు" అని ఆయన అన్నారు అయితే నిరాశ చెందవలసిన అవసరంలేదని కూడా ఆయన చెప్పవలసిన అన్నారు.

ఊహాగానాలు అపోహలు కల్పిస్తాయనీ, దేశంలోను, వెలుపల కూడా హానికరమనీ దేశానికి శ్రేయస్కరం కాదనీ వాటికి ప్రాధాన్యం ఇవ్వరాదనీ ఆయన అన్నారు.

కేంద్ర మంత్రివర రాజకీయ వ్యవహారాల కమిటి నేటి ఉదయం సమావేశంలో కాశ్మీర్ సమస్యను చర్చించినదన్నవార్తను ఆయన దృష్టికి తీసుకురాగా, "ఆ సమావేశం జరిగింది. కాని నేను దానికి హాజరు కానందున ఆ విషయమై వ్యాఖ్యానించలేను" అని షేక్ అన్నారు.

చర్చలు సంతృప్తికరంగా పురోగమిస్తున్నాయని కాలా ఉల్లాసంగా ఆయన చెప్పారు.

"నేను ఆశాభావంతో వున్నాను. అన్నీ సవ్యంగానేవుంటాయి అందరికీ సంతృప్తికరంగా వుంటాయి" అని ఆయనఅన్నారు

తిరిగి చర్చలకై ఢిల్లీకి వెడతారా అని ప్రశ్నించగా "అవునని చెబుతూ "ఒక్కొక్క అడుగే ముందుకు సాగుతున్నాము పతి దశలోను సమాలోచనలు అవసరం" అని ఆయన అన్నారు

కేంద్ర మంత్రివర్గ కమిటి సమావేశం చర్చ

న్యూఢిల్లీ:- షేక్ అబ్దుల్లాతో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు జరిపిన కడపటి చర్చలపై కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేడు సదయం సమావేశమై సింహావలోకన జరిపింది

పత్యేకహోదానిచ్చుట కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్ పధాని పత్యేక దూత శ్రీ పార్థసారథి నేటి సమావేశంలో పాల్గొన్నారు

ఈ సమావేశం ముగిసిన వెంటనే పధాని శ్రీమతి గాంధీ ఇరాక్ పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

కొత్త పద్ధతిలో నిరసన ప్రదర్శన

బరోడ్, జనవరి 18 (పి టి ఐ)

అన్యాయాన్ని అధికారుల దృష్టికి తేవాలని బరోడ్ జిల్లాలోని జగదియా తాలూకాకు చెందిన ఒక గ్రామస్థుడు ఇటీవల కొత్త పద్ధతిలో నిరసన ప్రదర్శన జరిపారు.

ప్రభుత్వానికి, దేవుడికి చెందిన భూములను గ్రామసర్పంచ్ గత ఎనిమిదేళ్లుగా తన స్వాధీనంలో ఉంచుకొన్నప్పటికీ అధికారులు ఈ అక్రమ స్వాధీనం విషయమేఎటువంటి చర్యలు గైకొనకపోవడం ఈ వ్యక్తి "కొత్త నిరసన ప్రదర్శనకు" కారణం.

తన నిరసనను వ్యక్తంచేయడానికై ఈ వ్యక్తి పగటిపూట లాంతరు పట్టుకొని జిల్లా పంచాయతీ కార్యాలయం ముందు పదార్థ చేశాడు.

ఈ విషయమై అయనను ప్రశ్నించగా, "గ్రామ సర్పంచ్ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొన్నప్పటికీ అధికారులు ఇంతవరకు ఆయనపై చర్య గైకొనలేదు. అధికారులకు వెలుగును గుర్తుచేయడానికి లాంతరుతో పగటిపూటే ప్రదర్శన జరుపుతున్నాను" అని సమాధానమిచ్చారు

త్వరలో తగిన చర్య గైకొనడానికి అధికారులు హామీ ఇచ్చిన మీదట అతను తన నిరసన ప్రదర్శనను విరమించుకొన్నాడు.

వెనుకబడిన ప్రాంతాలలో వ్యవసాయ పరిశ్రమలు పనిచేసే ఏర్పాటు

పరిశోధనా మండలి పునర్వ్యవస్థీకరణ పథకాన్ని వివరిస్తూ జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18 (పిటిఐ)

పభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న వ్యవసాయ పరిశోధనా సంస్థలలోని శాస్త్రజ్ఞులు కొంతకాలం పాటు ఏడాదిగా వెనుకబడిన ప్రాంతాలలో పనిచేయవలసి వస్తుందని వ్యవసాయ మంత్రి జగజీవన్‌రామ్ నేడు సూచన పాయంగా చెప్పారు

వ్యవసాయశాస్త్రజ్ఞులకు సంబంధించిన నిబంధనలలో ఇటువంటి మార్పులనువ్యవసాయ పరిశోధనా మండలి సంస సమావేశంలో నేడు ఇక్కడ స్థూలంగా వివరిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

గజేంద్రగడ్కర్ కమిటి సిఫార్సులను దృష్టిలో పెటుకుని వ్యవసాయ పరిశోధనా మండలి పునర్వ్యవస్థీకరణకు సిబ్బంది విషయంలోను అనుసరించే విధానానికి సంబంధించిన పథకాన్ని ఆయన సమర్పించారు పరిశీలకుల శాస్త్రజ్ఞులను నిలిచిన మేరకు నియమించుకుంటు అదే సమయంలో పనులు ఉన్న శాస్త్రజ్ఞుల అభివృద్ధికి అనువైన విధానాన్ని అనుసరిస్తామని ఆయన చెప్పారు పదోన్నతి విషయంలో విషమాలకు ఆస్కారం లేకుండాచేసే నిమిత్తం శాస్త్రజ్ఞులతోకూడిన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన చెప్పారు.

కొత్త పద్ధతి పకారం హెచ్చు తీసుకోనమని ఏ శాస్త్రజ్ఞుడూ తాను పనిచేసే రంగాన్ని వదలి మరో రంగంలో పనిచేసే అవసరం ఉండదని కూడా ఆయన చెప్పారు.

పునర్వ్యవస్థీకరించే వ్యవసాయ పరిశోధనా మండలి మూడు దొంతరలతో కూడినదిగా ఉంటుంది కేంద్ర స్థానంలో విధానాలు నిర్ణయించే సర్వసభ్యసభ ఉంటుంది విధానాల కార్యక్రమాల అమలు సర్వహాజరుకు గాను మధ్య స్థాయిలో నిర్వహణా మండలి ఉంటుంది మూడవ స్థాయిలో వివిధ కమిటీలు, శాస్త్రజ్ఞులు పంటలు వ్యవసాయదారులు మొదలైనవారికి వాటిలో తగు పాతినిధ్యం కల్పించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

బీహార్ రాజకీయ పరిస్థితిపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18 (పి టి ఐ)

ఎల్. ఎన్ మిశ్రా మృతి అనంతరం బీహార్‌లోని రాజకీయ, పార్టీ పరిస్థితిపై నిన్న ఇక్కడ వున్నతస్థాయి సమావేశంలో చర్చించారు పాలనా వ్యవస్థలో చేయవలసిన మార్పుల గురించికూడా చర్చించారు.

బీహార్ పి సి సి. అధ్యక్షుడు సీతారామ్ కేసరి పరిశీలనల మంత్రి కేదార్ పాండే విడివిడిగా పధానితోటి, కాంగ్రెస్ అధ్యక్షునితోటి సమావేశమైనారు.

మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ పాండే కేంద్ర మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ ప్రభృతులతోకూడా సమావేశమైనారు

కేబినెట్ సెక్రటరీ పాత్రత్వంలో మార్పు జరగాలని బీహార్‌లోని ఎల్ ఎన్ మిశ్రా వర్గం ఎంతో కాలంగా కోరుతున్నది ఇప్పుడు మిశ్రా మృతివల్ల అక్కడపరిస్థితి మారేఅవకాశం వున్నదని భావిస్తున్నారు.

అత్యధిక సంఖ్యాకులకల ఆ గూపు దక్కుచేదరకుండా వున్నదనీ, దానికితోడు పధానమైన తిరుగుబాటు ఏర్పడ కూడా దేరినదని, వ్యవసాయ శాఖ మంత్రి జగన్నాథ మిశ్రాను నాయకుడుగా చేసుకోవాలని ఆవర్గం భావిస్తున్నదనీ బీహార్ వర్గాలవారు చెప్పారు. సమ సిఫూర్ బాబు ప్రేలుడులో గాయపడినందున్న శ్రీ మిశ్రా మరికొంత కాలం పాటు చురుకుగా పనిచేసే అవకాశం లేదు.

బీహార్ సమస్యపై ఒక నిర్ణయానికి రావడానికి కేంద్ర నాయకులు మరికొంత వ్యవధి తీసుకోవచ్చని భావిస్తున్నారు.

80కోట్ల డాలర్ల మేర సహాయావకాశం

ద్రవ్యనిధి కమిటీ నిర్ణయంపై మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

వాషింగ్టన్, జనవరి 18 (పి టి ఐ)

రమారమి దరిల పెరుగుదల భారం తట్టుకోవడానికి వీలుగా పత్యేక సహాయం అందజేయాలనే అంతర్జాతీయ ద్రవ్యనిధి కమిటీ నిర్ణయంపట్ల భారత ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం హర్షం పకటించారు

పపంచ బ్యాంకు-ద్రవ్యనిధి కమిటీల సమావేశాలకు హాజరయే నిమిత్తం ఇక్కడకు వచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న పతికా విలేకరులతో మాట్లాడుతూ పెనిదరంగా హర్షం పకటించారు

1974లో అందజేసిన ఆ పత్యేక సహాయాన్ని 1975 లో కొనసాగించాలని ఎక్కువ దేశాలు పెరుగుదలవల్ల అధికమైన [illegible] దేశాలకు తగ్గింపు నిడి రేటుపై [illegible] చేయాలని వర్ధమాన దేశాలు కోరుతూ వచ్చాయి ఆయన్నాలు వల పదమనాయని ఆయన చెప్పారు

ఆ కార్యక్రమానికి కేటాయించిన మొత్తంలో 80కోట్ల డాలర్ల మేర భారత పభుత్వం తీసుకోవచ్చు 1976లో ఇతోధికంగా సహాయం స్వీకరిస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా అది పధాని మారిన ద్రవ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని ఆయన సమాధానమిచ్చారు

భారత-అమెరికా సంబంధాలు పాసాసుకు అయిదు సరవతాతోసహా [illegible] సమాధానమిచ్చారు

అదనపు మొత్తం సంపాదించవలసి వస్తే ఆ మొత్తాన్ని ఎక్కడ సంపాదించాలనే విషయంలో ఆలోచిస్తామని ఆయన అన్నారు

ఫిబ్రవరి 17నుండి పార్లమెంట్ సమావేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 18

నిరీక్షణ కార్యక్రమం పకారం ఫిబ్రవరి 17వ తేదీ నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని, ఇందుకు సంబంధించిన అధికార పకటన ఈ నెల 21వ తేదీన వెలువడగలదని తెలుస్తున్నది.

పార్లమెంట్ సమావేశం జరుగుతున్నంత మాత్రాన ఆకస్మిక ఎన్నికలు జరిగే అవకాశం లేదని భావించనక్కరలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఏప్రిల్ 27వ తేదీ తరువాత మే నెల 15 పాంతంలోగా ఆకస్మిక ఎన్నికలు జరుగవచ్చునని ఈ వర్గాల వారంటున్నారు.

అరబిక్, పర్షియన్ భాషల అభివృద్ధికి ప్రత్యేక పథకం

న్యూఢిల్లీ, జనవరి 18 (పిటిఐ)

సంస్కృత భాషాభివృద్ధికి పరిశోధనకు అమలు చేసున్న మాదిరిగానే అరబిక్, పర్షియన్ భాషల అభివృద్ధికై కేంద్ర విద్యా సాంస్కృతిక సంక్షేమశాఖ నేడు రెండు పథకాలను పారంభించినది. ఈ పథకాల కింద ఆయా భాషలలో పరిశోధనలకుగాను ఉపకార వేతనాలను మంజూరు చేసారు

పోలిష్ ప్రతినిధివర్గం ఢిల్లీకి

న్యూఢిల్లీ, జనవరి 18 (పి.టి.ఐ)

పోలిష్ పతినిధివర్గం ఒకటి నేడు ఢిల్లీ వచ్చినది. ఆ దేశ ఉప పధాని జానుష్ పెగా ఈ పతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె. పంత్ ఈ పతినిధివర్గానికి విఘాంతాశ్రయంలో స్వాగతంచెప్పారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్ వేళలలో మార్పు

హైదరాబాద్ జనవరి 18 (పిటిఐ)

జనవరి 28వ తేదీ నుండి మద్రాస్-న్యూఢిల్లీ జి టి ఎక్స్‌ప్రెస్ వేళలలో మార్పు చేసినటు దక్షిణ మధ్యరైల్వే నేడు పకటించినది

మద్రాస్ సెంట్రల్‌నుండి ఈ ట్రెయిన్ సాయంత్రం 7 గంటల 40 నిముషాలకు బయలుదేరి తెలవారు జామున 8 గంటల ఐదు నిముషాలకు విజయవాడ చేరుకుంటుంది విజయవాడలో 8.25 కు బయలుదేరి ఉదయం 7-10 కి కాజీపేట చేరుకుని 7-35 కు అక్కడినుండి బయలుదేరుతుంది మరునాడు ఉదయం 11 గంటల 15 నిముషాలకు ఢిల్లీ చేరుతుంది.

బాగ్దాద్‌లో మన ప్రధానికి పార్టిక స్వాగతం

బాగ్దాద్ జనవరి 18 (పి టి ఐ)

ఇరాక్‌లో మూడు రోజుల పర్యటనకై వచ్చిన పధాని శ్రీమతి ఇందిరాగాంధీకి బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బహు పాగ్యగతం లభించినది భారత పధాని ఇరాక్‌లో ప్రవేశించడం ఇదే ప్రథమం.

విప్లవ పాలనామండలి ఉపాధ్యక్షుడు సదమ్‌హుస్సేన్ శ్రీమతిగాంధీకి స్వాగతం చెప్పారు.

శ్రీమతిగాంధీ బృందం ఎయిర్ ఇండియా పత్యేక విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు

విమానాశ్రయంలో ఉపన్యాసాలు లేవు స్వాగత కార్యక్రమం క్లుప్తంగా ముగిసినది ఇరాక్ సైనికులు గౌరవ వందన చేసారు. శ్రీమతిగాంధీకి విప్లవ పాలనామండలి సభ్యులను, విదేశాల దౌత్య పతినిధులను పరిచయం చేసారు

విమానాశ్రయంలో వర్షం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా అనేక మంది పజలు విమానాశ్రయానికి వచ్చి అమెకు స్వాగతంచెప్పారు.

ఇరాక్‌లో శ్రీమతి గాంధీ పర్యటనకు అత్యంత పాముఖ్యమున్నదని అంటున్నారు. 1956 లో ఉపప్రధానిగా అనతరించిన నాటి నుండి విదేశాలతో సంబంధాలలో అలీన విధానాన్ని అనుసరిస్తూ దేశంలో సోవియట్ యూనియన్ పర్యటనకు ఇరాక్ పభుత్వం తన్నపి చేసుకున్నది

అమెరికా సామ్రాజ్యవాదానికి పుష్కలంగా ఆయుధాలను, చివరకు అణుబాంబులను సమకూర్చిన అమెరికా, సోవియట్ పార్టీ నాయకుడు సదామ్ హుస్సేన్‌తో చర్చలు పారంభించారు

శ్రీ హుస్సేన్ నేటి రాత్రి శ్రీమతి గాంధీ గౌరవార్థం విందు చేశారు.

ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ:- రాష్ట్రపతి శ్రీ జట్టి, రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, హోమ్ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వాకాయిన మంత్రి శ్రీ తిపాఠి కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ మీర్ కాసిమ్ పభృతులు శ్రీమతి గాంధీకి పాలెం విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పారు.

తమ ఇరాక్ పర్యటన ఉభయ దేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేయగలదని శ్రీమతి గాంధీ ఆశాభావం పకటించారు.

యదేచ్ఛగా విదేశీ సాంకేతిక సహాయ స్వీకరణ హానికరం

దేశావసరాలకు అనుగుణమైన పరిజ్ఞానాన్ని అభివృద్ధిచేసుకోవాలని డాక్టర్ సేత్నా సలహా

రూర్కీ, జనవరి 18 (పిటిఐ)

"మన పాంపికార్థిక వ్యవస్థకు పనికిరాని" సాంకేతిక పరిజ్ఞానాన్ని పశ్చిమ దేశాలనుండి "ఇచ్చనచ్చినటు" లభింపజేసుకోవడం పరికరాలని అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ హెచ్ ఎన్. సేత్నా విమర్శించారు

పశ్చిమ రాష్ట్రాలనుండి సాంకేతిక పరిజ్ఞానం లభింపజేసుకొనే బదులు భారత దేశమూ,ఇతర వర్ధమాన దేశాలూ తమ దాక్షిణ "పత్యామ్నాయ" లేక ఇక్కడకు "అనువైన పరిజ్ఞానం"అభివృద్ధి చేసుకోవలని రూర్కీ విశ్వవిద్యాలయంలో నిన్న స్నాతకోత్సవసమయం ఆయన అన్నారు

"మన సాంకేతిక భావపరిణామం ఆశాజనకంగా అనుగుణంగా మన స్వంత వనరులను వినియోగంలోకి తెచ్చుకోవడానికి అనువైనది" వలసిన సాంకేతిక పరిజ్ఞానమని ఆయన చెప్పారు.

అంగబల అవసరతను తగ్గించి పెట్టుబడి అవసరతను గరిష్ఠ స్థాయికి పెంచడానికి ఉద్దేశించినదే పశ్చిమ రాష్ట్రాల సాంకేతిక పరిజ్ఞానం ఆర్థిక దోపిడీకి సాధనాలుగా, కొన్ని సందర్భాలలో భయపెటేలాగ దీసుకునే సాధనాలుగా కూడా అది తయారవుతుందని ఆయన అన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన పునాది, రక్షణా వ్యవస్థ, విద్యుచ్ఛక్తి కమ్యూనికేషను మొదలైన వాటిని తగిన మేరకు సమకూర్చుకోవలసి ఉన్న పరిస్థితికి పెట్టుబడి ప్రధాన కల అ సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కడా పొసగదని ఆయన అన్నారు.

దేశ సాంఘికార్థిక వ్యవస్థకూ, అవసరాలకూ అనుగుణమైనదే ఇప్పుడు పెంపొందించుకోవలసిన సాంకేతిక పరిజ్ఞానమని ఆయన అన్నారు. అదొక్కటే మిగిలిన మార్గమనికూడా ఆయన అన్నారు.

ఉదాహరణకు, స్థానికంగా లభ్యమయే వనరులతో, స్వదేశీ నైపుణ్యంతో చిన్న తరహా, మధ్యతరహాపరిశ్రమలను ఏర్పాటు చేసుకొనే అవకాశం దేశం నలుమూలలా ఉన్నదనీ, వాటికవసరమయే ముడి పదార్థాలు మొదలైనవి కూడా లేక జిల్లాలోనే లభ్యం కాగలవనీ ఆయన చెప్పారు.

తక్కువవ్యయంతో ఇళ్ళు నిర్మించుకోవడానికి అనువైన సమాచారం, వెదురు కర్రతో భవనాలు నిర్మించే శాస్త్రీయ పరిజ్ఞానం 'అందే అటువంటి వాటిని రూపొందించడమేనని శ్రీ సేత్నా చెప్పారు

వర్ధమాన దేశాలకు అంతర్జాతీయాభివృద్ధి సంస్థ రుణసహాయం

వాషింగ్టన్ జనవరి 18 (పి టి ఐ)

భారతదేశం, బంగాదేశ్‌లతో సహా వర్ధమాన దేశాలకు 450 కోటి డాలర్ల మేర రుణ సహాయానికి ఏర్పాటు పారంభించినట్టు ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయాభివృద్ధి సంస్థ నేడు పకటించ

పంచాంగం

ఆదివారం - జనవరి 19

వ్యష్టిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర పుష్య శుక్ల సప్తమి దివారాత్రములు పూర్తి. రేవతి దివారాత్రములు పూర్తి. వర్జ్యం సాయంత్రం గం. 7-05 నిముల నుండి గం. 8-50 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా గడుపుము.

ఉదయము వ్యవసాయములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛలేనివారు గృహ సంబంధియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగము:- వెండి బంగారములు స్థిరములు, క్షేర దర హెచ్చును. భూవెలు, మానె గింజలు, ప్రత్తి, జనపనార యథా తథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, జనవరి 19

కమ్యూనిస్టు వ్యూహం

మితవాద కమ్యూనిస్ట్ పార్టీవారి

పదవ కాంగ్రెస్ మహాసభలు

జనవరి 27వ తేదీనుండి విజయవాడలో ప్రారంభం కాలోతున్నాయి:- బ్రహ్మాండమైన ఎతున సన్నాహాలు చేస్తున్నారు.- సభలు జరిగే ఆవరణకు "భవానిసేన్ నగర్" అని నామకరణం చేశారు:- ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపనచేస్తూ మొన్న శుక్రవారంనాడు పార్టీ కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ నీలం రాజశేఖర రెడ్డిగారు తమ ధ్యేయాలను వివరించారు:- దేశంలో కుడిపక్షాలవారి ఆటలు కట్టించడానికి అభ్యుదయ వ్యతిరేక శక్తులను ఓడించడానికి ఒక వ్యూహం అవసరం దీనుక వామపక్ష అభ్యుదయ వర్గాలన్నిటినీ సంఘటితపరచి ముందుకు నడిపించడానికి మితవాద కమ్యూనిస్ట్ పార్టీ ప్రయత్నిస్తుందట:- నేటి జాతీయ రాజకీయ పరిస్థితిని గురించి పదవమహాసభ సర్వతోముఖమైన పరిశీలన జరుపుతుంది:- తమ పార్టీ ప్రతిష్ఠ పెరుగుదల, దినదినాభివృద్ధి చెందుతున్న బలమూ ఇవన్నీ మహాసభలో ప్రతిబింబిస్తాయన్నారాయన:- దేశంలోని సంఘటిత మైన వామపక్షాలన్నిటిలోనూ అగ్రస్థానం తమ పార్టీదేనన్నారు:- సరైన రాజకీయ పంథాను అవలంబించి ప్రగతి వ్యతిరేక శక్తుల్ని విజయవంతంగా ఎదుర్కొంటూ ఉండడం వలన తమ పార్టీకి విశిష్ట స్థానం ప్రజలలో లభించిందన్నారు:-

మితవాద కమ్యూనిస్ట్ పార్టీ "సరియైనపంథా" అవలంబించిందన్నంతవరకూ నిజం:- అయితే రాజశేఖరరెడ్డిగారు చెప్పిన అర్థంలో కాదు:- 1969లో కాంగ్రెస్‌లో చీలిక వచ్చిననాటి నుండీ నేటివరకూ కమ్యూనిస్ట్ పార్టీ కేవలం అతిశయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా, దానికి అనధికారాంగంగా పనిచేస్తున్నది:- ఉద్యమ రంగంలో కాంగ్రెస్ పార్టీకి మితవాద కమ్యూనిస్టులు "రక్షణ దళాలు"గా వ్యవహరించి అడుదడుగునా గోడుపడుతున్నారు:- బీహార్‌లో శ్రీ గఫూర్ మంత్రి వర్గానికి కమ్యూనిస్టులు అంగరక్షకులుగా నిలబడి కంటికిరెప్పవలె కాపాడుతున్నారు:- ఇతర ప్రాంతాలలో అడపాదడపా రాళ్లతీలు ప్రదర్శనలూ జరిపి అధిక ధరలకు వ్యతిరేకంగానూ రూపసంస్కరణలకు అనుకూలంగానూ నినాదాలు చేశారు:- చూసినవారికి అవి కన్నుల పండువగానే కన్పించాయి:- అయితే యథార్థంగా అలాంటి ప్రదర్శనలద్వారా కమ్యూనిస్టులు ఏదీ సాధించాలనుకోలేదు.- పాలక వర్గానికి నొప్పికలగకుండేదు:- ప్రజల్ని మభ్యపెడుతూ ఉండాలి:- అ తెలివి దృష్టితో ఉంటుకాని కమ్యూనిస్టులు నేతిబీరకాయ ప్రజా ఉద్యమాలు నడిపిస్తున్నారు:- ఇటీవల సి.పి.ఐ అనేది పాలక వర్గంలో ఒక భాగం:- పలుకుబడి కతిగిన పెత్తందారీ వర్గంలో ఒకభాగం;- అందుకనే అధికార పార్టీకి పెట్టనికోటవలె కమ్యూనిస్టులు నిలబడ్డారు:- వామపక్షాలను సంఘటితం చేస్తామంటున్నారు రాజశేఖర రెడ్డిగారు:- ఆయన దృష్టిలో ఉన్న పార్టీలేమిటో సెలవిస్తే బాగుండును:- వామపక్ష ప్రజాస్వామ్య శక్తులంటేఏమి? ఇవాళ రాజకీయ పార్టీలన్నీ సోషలిజాన్ని వల్లించాయి:- మితవాద కమ్యూనిస్టులు ఇవాళ వేసుకున్న పథకం వేరే ఉంది.- ఏదోవిధంగా పన్నాగం చేసి కాంగ్రెస్ పార్టీలో మరొక చీలిక తీసుకురావాలని వాళ్ల సంకల్పం:- కాంగ్రెస్‌లో కొందరిని అభ్యుదయ వ్యతిరేకులుగా ముద్రవేసి ఎడతెగని ప్రచారం చేయడం ఆ పన్నాగంలో ఒక భాగం:- నిజానికి కమ్యూనిస్టులకూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చుక్కెదురు:- దాన్ని నిర్మూలించి నియంతృత్వాన్ని నెలకొల్పడమే కమ్యూనిస్టుల అంతిమధ్యేయం:- 1969తర్వాత కాంగ్రెస్ పార్టీలో ప్రచ్ఛన్న కమ్యూనిస్టులు భారీ సంఖ్యలో ప్రవేశించారు:- పార్టీ యంత్రాంగంలోని కీలక పదవులు ఆక్రమించుకున్నారు:- మొదటినుండే కాంగ్రెస్‌లో పుట్టి పెరిగిన నాయకుల ప్రాముఖ్యాన్ని తగ్గించడానికి రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నారు:- పార్టీలోకి చొరబడిన కమ్యూనిస్టులనుచూసి అసలు కాంగ్రెస్ నాయకులు చికాకుపడుతున్నారుగాని ప్రస్తుతం ఏమీ చేయలేక లోలోపల బాధపడుతూ కూచున్నారు:- కాని పరిస్థితులు క్రమంగా ఒక కొలిక్కివస్తున్న సూచనలు కానవస్తున్నాయి:- మొన్న మహారాష్ట్ర కాంగ్రెస్ శిబిరంలో శ్రీ జగ్జీవన్‌రామ్‌గారు ధైర్యంగా మాట్లాడి కాంగ్రెస్‌లో చొరబడిన కమ్యూనిస్టు అషాఢభూతుల్ని తీవ్రంగా హెచ్చరించారు:- కమ్యూనిస్ట్ సానుభూతిపరులకూ ప్రచ్ఛన్న కమ్యూనిస్టులకూ కపట ప్రజాస్వామ్యవాదులకూ కాంగ్రెస్‌లో చోటు ఉండరాదని ఎలుగెత్తి చెప్పారు:- కాంగ్రెసులో కొద్దిమంది పెద్దలు ఈ కమ్యూనిస్టు బెడద గురించి ఆందోళన పడుతున్నమాట వాస్తవమేగాని బాహుళ్యంగా కాంగ్రెస్‌వాదులలో ఇంకా కదలికరాలేదు:- ముప్పుందు రాబోయే ప్రమాదాన్ని వాళ్లు ఇకనైనా గ్రహిస్తేతప్ప మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి భవిత వ్యంలో ప్రమాదం రాకతప్పదు;-

'ఉపాధ్యక్షుడు', 'లెఫ్టినెంట్'తో సహా చైనా వెళ్తున్న నాగాల పట్టివేత

కలకత్తా, జనవరి 18 (పి. టి. ఐ.)

చైనా వెళ్తున్న 68 మంది నాగా విద్రోహులను నిర్బంధించడంలో భద్రతాదళాలు కృత కృత్యమైనాయి. ఆ సందర్భంగా జరిగిన సంఘర్షణలో ముగ్గురు నాగా విద్రోహులు మృతి చెందారు.

మెలాక్‌నదీతీరంలో మెలాక్‌చుంగకు 10కిలోమీటర్ల దూరాన్నగల అరీప్రాంతంలో నిన్న సంఘర్షణ జరిగిన అనంతరం పట్టుబడిన నాగా విద్రోహులలో నలుగురు బాలికలు కూడా ఉన్నారు.

అజ్ఞాత నాగా సెపరేటిస్టు "రెఫ్రిజెంట్" ఆ ఇట్టులోపాటు వెళ్తున్న 17 సంవత్సరాల వయసుకల యువకుడూ కూడా పట్టుబడిన వారిలో ఉన్నారు

సరిహద్దులకు తప్పించుకు పోగలిగే మార్గాలన్నిటినీ గతవారం రోజులలో బందించివేసి భద్రతా దళాలు ఎలియాకారంలో చుట్టూ కమ్ముకు రావడంవల్ల, ఎటూ దారిలేని ఆ విద్రోహులు దుంపలు మొదలైనవి తిని కాలం వెళ్ళబుచ్చవలసి వచ్చిందని నేడు అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

నాగా విద్రోహుల ఇట్టుకు "బ్రిగేడిర్" వజైదా కేసాంగ్ నాయకత్వం వహిస్తున్నారు

ఆ ఇట్టులో మొత్తం 160 మందిఉన్నారని ఇంతకుముందు అందినా వేసారు. కానీ, చైనాకు బయలుదేరినది వంద మందేనని మిగతా వారు బర్మా సరిహద్దులవరకూ వారితోపాటు రక్షణగా వెళుతున్నారనే ఆ తరువాత తెలిసింది. కాబిన్ ప్రాంతంగుండా వీరిని చైనా తీసుకు వెళ్ళడానికి బర్మా సరిహద్దులలో కాబిన్ తెగకు చెందిన వందమంది సైనికులు వేచి వున్నారని కూడా తెలిసింది.

అజ్ఞాత నాగా ప్రభుత్వ 'ఉపాధ్యక్షుడు' వర్క్యూకెంట్ కూడా పట్టుబడిన వారిలో ఉన్నారు.

ఈ 68 మంది పట్టుబడడం మరి ముగ్గురు మృతి చెందడంతో ఇక చైనా వెళ్ళే నాగా ఇట్టులో ఎవరూ మిగలనట్టేనని తెలిసింది

ఒక తేలికరకం మరతుపాకి, స్టెన్‌గన్ బైనాలో తయారైన 17 రైఫిళ్ళు మొదలైన వాటితోనూ అధిక పరిమాణంలో మందుగుండు సామగ్రి కూడా భద్రతా దళాల వశమైంది.

మార్చిలో ఏడవ తరగతి కామన్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 18

ఏడవ తరగతి కామన్ పరీక్ష ఫీజు చెల్లింపునకు ఈ నెల 20వ తేదీని చివరి గడువుగా నిర్ణయించినట్టు హైదరాబాద్ విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు

ఈ పరీక్షలు మార్చి 17 నుండి 22వ తేదీవరకు జరుగుతాయి. నగరంలోని పాఠశాలలలో ఏడవ తరగతిచదువుతున్న విద్యార్థులు, గత ఏడాది ఏడవ తరగతిలో తప్పిన విద్యార్థులు పైవేటు విద్యార్థులు కూడా ఈ నెల 20వ తేదీలోగా ఈ ఫీజు చెల్లించ వలసి ఉంటుంది

తప్పిన వారికి, రెగ్యులర్ విద్యార్థులకు ఈ పరీక్షఫీజు ఐదురూపాయలు పైవేటు విద్యార్థులకు పది రూపాయలు పైవేటు విద్యార్థులు ఈ ఫీజును లక్డీకాపూల్ ప్రాంతంలోని విద్యాశాఖాధికారి కార్యాలయంలో చెల్లించ వలసి ఉంటుంది.

జగిత్యాల మండలం ఆటుల పోటీలు

కరీంనగర్, జనవరి 18 (పిస)

జగిత్యాల మండల స్థాయి గ్రామీణ ఆటల పోటీలు ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించడానికి నిశ్చయించారు

ఈ పోటీలు ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు, హైస్కూలు విద్యార్థులకు, అధ్యాపకులకు గ్రామీణ యువజన సంగాలకు వేర్వేరుగా నిర్వహిస్తారని నెహ్రూ యువకేంద్రం నిర్వాహకులు శ్రీరామారావు తెలియచేస్తున్నారు

చిత్రరచన పోటీలు

కరీంనగర్, జనవరి 18 (పిస)

కరీంనగర్ జిల్లా ధర్మపురి గౌతమీపీఠ జ్ఞానకేతన్ "భారతీయ గ్రామీణజీవితం" అనే అంశంపై ఆధునిక సంప్రదాయ రీతులలో చిత్రించిన చిత్రాల పోటీ ఈనెలలో నిర్వహిస్తుంది

ఈ పోటీలో పాల్గొనే వారు ఈనెల 22వ తేదీలోగా పదేశరుసుముతో పంపాలని జ్ఞానకేతన్ కార్యదర్శి శ్రీ ఆగాచార్య తెలియచేస్తున్నారు.

ఎలూరులో స్త్రీ హత్య

ఎలూరు, జనవరి 18 (పి.టి.ఐ)

ఇక్కడ మున్సిపల్ వాటర్ వర్క్స్ సమీపంలో కాలువ గట్టుపైనున్న ఉదయం 22 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీ శవాన్ని కనుగొన్నారు.

శవంపై కత్తిపోట్లు ఉన్నాయి.

వేములవాడలో 31నుండి త్యాగరాజ జయంతి

కరీంనగర్, జనవరి 18 (పిస)

వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4వరకు త్యాగరాజ జయంత్యుత్సవాలు జరుగుతాయి.

ఈకార్యక్రమాలలో ప్రసిద్ధవిద్వాంసులు కుమారి శ్రీరంగం గోపాలరత్నం, మీరాబాయి వెన్నే, యం.యస్. సుబ్రహ్మణ్యం పాల్గొంటారు. వేదాంతం సత్యనారాయణ శర్మ బృందంచే విప్రనారాయణ, మోహినీ రుక్మాంగద ప్రదర్శనలు జరుగుతాయని దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు తెలియచేశారు.

సిరిసిల్లలో త్వరలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి

కరీంనగర్ జనవరి 18 (పిస)

వేములవాడ సమీపంలో కొదురుపాక గ్రామానికి టెలిగ్రాఫ్ సౌకర్యం త్వరలోనే విస్తరించనున్నట్లు సిరిసిల్లలో మాన్యుయల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తోంది

ఈ మాసాంతంలో పెద్దపల్లి టెలిఫోన్ ఎక్స్ఛేంజి స్థాయిని 100 లైన్ల నుండి 200 లైనుకు, వేములవాడలో 25 నుండి 50 లైనుకు హెచ్చించారు

ఈ ఏర్పాట్ల వలన పెద్దపల్లి, వేములవాడలలోగల వినియోగదారులకు ఎంతో సౌకర్యం కలిగింది.

సత్వర ఫలితాలిచ్చే పథకాలకే షర్టూత్ర పథకనిధుల వినియోగం

మంత్రి చొక్కారావు సూచన

కరీంనగర్, జనవరి 18 (హి. స.)

షర్టూత్ర పథకం క్రింద కేటాయిస్తున్న నిధులు సత్వరం ఫలితాలనిచ్చే పథకాలపై ఖర్చు చేయాలని, భవనాలు రోడ్లు నిర్మాణానికి ఖర్చు చేయరాదని వ్యవసాయ రాష్ట్రమంత్రి శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 16న ఖమ్మంజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాటాడుతూ అభివృద్ధి నిమిత్తం జిల్లాకు తగినన్ని నిధులను కేటాయించగలమని ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేట్లు అధికారులు చూడాలని అన్నారు.

నత్రజని ఎరువులు హెచ్చుగా వాడడం పంటల దిగుబడికి నష్టమని ఆయన హెచ్చరించారు

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

4జిల్లాల స్థాయిలో నిర్మించే జగిత్యాల పెద్దపల్లిరోడ్డు, రుద్రంగిమీదుగా కొరాట-వేములవాడ రోడ్డుల పథకాలను ఈ సమావేశంలో అంగీకరించారు,

గ్రామస్థాయినుండి జనతా సంఘర్షసమితుల ఏర్పాటు

జయప్రకాశ్ సూచన: ఎన్నికలలో అధికారపక్షం అభ్యర్థులతో ముఖాముఖిపోటీ ఉండాలని వివరణ

అహమదాబాద్, జనవరి 18 (పి టి ఐ.)

గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయివరకు రాజకీయ సంగర్ష సమితులను జనతా సంగర్ష సమితులను ఏర్పాటు చెయ్యాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడి బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు వచ్చే ఎన్నికలలో అధికార పక్షం అభ్యర్థులతో జనతా అభ్యర్థులు మాత్రమే పోటీచేసేటు చూడడానికి సంగర్ష సమితుల ఏర్పాటు అవసరమని ఆయన చెప్పారు

కాంగ్రెస్ దుర్వినియోగం వ్యతిరేకంగా బీహార్‌లో సాగుతున్న ప్రజా ఉద్యమాన్ని ఆయన సమర్థించింది. అవినీతి, ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్యా విధానం సంస్కరణల వంటి సమస్యలు ఒక్క బీహార్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాలేదనీ, అవి దేశవ్యాప్త సమస్యలుకాబట్టి బీహార్‌లో ప్రారంభమైన పునర్నిర్మాణ దేశం అంతటా విస్తరింప చెయ్యాలని చెప్పారు.

ప్రధానమంత్రి చేసిన సలహాను అంగీకరించి సంగర్ష సమితులను ఏర్పాటు చెయ్యాలి ఎన్నికలకు సరైన అభ్యర్థులను మాత్రమే ఎంపిక చెయ్యాలి ఏ నియోజకవర్గంలో అయినాసరే, అవినీతికి వ్యతిరేకంగాను, మారిన వ్యవస్థ స్థాపనకు అంకితమైన సంగర్ష సమితుల అభ్యర్థికి, అధికార కాంగ్రెస్-కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి మధ్య ముఖాముఖిపోటీ జరిగేటు చూడాలి. పార్టీ అభ్యర్థులు ఎవరైనా విజయితితో ప్రజాసేవ చెయ్యగలరని నమ్మకం కుదిరితే అట్టి అభ్యర్థులకు సంగర్ష సమితుల మద్దతు ఇవ్వవచ్చు ఎన్నికల పూర్తయిన తర్వాత కూడా సంగర్ష సమితులు పనిచేస్తూ వుండాలి ఎవరైనా శాసన సభ్యులు ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించకపోతే, వారి శాసన సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం ఆ సమితులకు వుండాలి అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

గుజరాత్‌లో నాలుగురోజులు పర్యటించడానికి నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ విద్యార్థుల సమావేశంలో కూడా పసంగించారు. గుజరాత్‌లో ధార్మిక సంగర్ష సమితులను ఏర్పరచి, అవినీతి ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలకు వ్యతిరేకంగా రేగిన ఆందోళన పాగించాలని విద్యార్థులకు సూచించారు

చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి, విధాన సభను రద్దు చేసిన అనంతరం విద్యార్థులు వుద్యమాన్ని పరమించడం పొరపాటైనదని, వుద్యమ ఆశయం పరవళ్లదని ఆయన అన్నారు. బీహార్ వుద్యమంలో మంత్రివర్గం రాజీనామా విధానసభ రద్దు అనే కోర్కెలు అంతిముఖ్యమైనవి కావని, సంపూర్ణ విప్లవానికి పోరాటం కొనసాగించడమే ప్రధాన ఆశయమని చెప్పారు అందువల్ల విధాన సభ రద్దుకోసం బీహార్‌లో సంగర్ష సమితులు ఆందోళన పడడం లేదనీ, వుద్యమాన్ని గ్రామస్థాయి వరకు బాగా విస్తరించ లేకపోయినీ శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు

బీహార్ వుద్యమం దేశంలో ప్రజాస్వామ్యానికి హానికరమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విమర్శిస్తున్నారనీ, అవినీతి పరులకు తగిన మందు తెలంగాణలో పానం ఇచ్చి వున్న విషయం, కోటిన్నర రూపాయల గుప్త ధనాన్ని ఎన్నికలలో వినియోగిస్తున్న విషయం ఆమెకు బాగా ఎరుసుననీ, దేశంలో ప్రజాస్వామ్యానికీ, ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికీ ప్రధాన కారణం ఈ గుప్తధనమేనని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు.

ప్రధానమంత్రి "నియంతగా" తయారైనారనీ, సర్వాధికారిగా వ్యవహరిస్తున్నారనీ, న్యాయస్థానాల అధికారాలను హరింపచెయ్యడాన్నికూడా ఆమె సంకోచించడం లేదని ఆయన అన్నారు. దానికి విన్నంగా ఎన్నికలకు అభ్యర్థులను ప్రజలు ఎంపిక చేసేటట్లు చెయ్యడంద్వారా ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠ పరంగా చెయ్యడానికి తాను ప్రయత్నిస్తున్నానని, ప్రజాసంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరించే శాసన సభ్యులు సభ్యత్వాన్ని రద్దు చెయ్యడానికి ప్రజలు తమకుగల "జన్మహక్కును" సారించుకోవాలని కూడా తాను చెబుతున్నానని ఆయన తెలిపారు

తాను ప్రతిపాదించినట్లు జనతా అభ్యర్థులను ఎంపికచేసే పద్ధతి కేంద్ర పార్లమెంట్‌తో ఎన్నికలలో గెలిచే అవకాశం వుందదనీ, అందువల్ల ప్రజాస్వామ్యం పటిష్ఠం కాగలదని అన్నారు,

పదుర్వంపై సరైన అజమాయిషీ ఉండకపోవడానికి కారణంగా అగ్రనాయకులు అధికార పదవులు దేవకాంతాదేవి గాంధీమహాత్ముడు సలహా చెప్పారనీ, కాని ఆ సలహాను పెడచెవిన పెట్టడంవల్ల కలిగిన వలితాలను ఈరోజు చూస్తున్నామని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు

రాజకీయ, ఆర్థిక, సాంఘికరంగాలకు సంబంధించి సంపూర్ణ విప్లవం శాసనసభల ద్వారా సిద్ధించదనీ యువశక్తి ద్వారా మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు.

బీహార్‌లో రెఫరెండం జరపాలని సూచన

బరోడా:- అబిలీ గిఫూర్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి, విధాన సభను రద్దు చెయ్యాలని కోరుతూ బీహార్‌లో విద్యార్థులు సాగిస్తున్న ఉద్యమానికి ప్రజల మద్దతు ఉన్నదో లేదో తేల్చడానికి బీహార్‌లో రెఫరెండంనిర్వహించాలని త్రిజయప్రకాశ్ నారాయణ్ బరోడాలో నేడు బహిరంగ సభలో పసంగిస్తూ కేంద్ర పభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రజలలో కనీసం నూటికి లెబ్బందిమంది ఉద్యమాన్ని బలపరుస్తున్నారని ఆయన చెప్పారు

విస్తృతంగా జరుగుతూ వస్తున్న అల్లర్లతో ఎన్నికలు సమీప భవిష్యత్తులో జరగకపోతే, బీహార్‌లో "జనతాఅసెంబ్లీ" ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహిస్తామని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు

బీహార్ ఉద్యమం తనకు (ప్రధాని) వ్యతిరేకంగా ఉద్భవించినదని భావించి ఆ ఉద్యమానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజకీయ దురుద్దేశాలు ఆపాదించారు ఉద్యమాన్ని ప్రజలు బలపరుస్తున్నారనే విషయాన్ని ఎన్నికలలో తేల్చుకోవాలని ఆమె సవాలు చేశారు. కాని దీనిని ఎన్నికల సమస్యగా చెయ్యడం మా అభిమతంకాదు. అయితే ఎప్పుడైనాసరే బీహార్‌లో ఎన్నికలు జరిగినప్పుడు, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు పరాజయంకలగడం తప్పదు. ఉద్యమాన్ని అణచివెయ్యడానికి ఆరుసార్లు పాకిలు తుమ్మక్కయి నిరంకుశంగా ప్రవర్తించిందనీ దానికి కారణం అని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

నేడు ఉదయం బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పసంగించిన అనంతరం, బరోడాలో పోలీసులపై, సిబ్బందిపై రాళ్ళు రువ్విన సంఘటనలు కొన్ని సంభవించినట్లు వార్తలు పేర్కొంటున్నాయి మూడుబస్సులకు కిటికీల అద్దాలు పగిలిపోయాయి ఒక డ్రైవర్ గాయపడగా అతనిని ఆసుపత్రిలో చేర్చినట్లు పోలీసులు చెప్పారు.

గోదావరినదికి ఇరువైపులా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలు

ఖమ్మం సభలో ముఖ్యమంత్రి జె. వెంగళరావు ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, జనవరి 18

రోడ్లు భవనాలపై ఇర్చును కుంచించి తద్వారా లభించే నిధులను కూడా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించాలని ప్రభుత్వం తలపెట్టినట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడ ప్రకటించారు

ఆహార కొరతను, వెనుకబాటుతనాన్ని, పేదరికాన్ని నిర్మూలించడానికి ఇరిగేషన్ ప్రాజెక్టులను సత్వరగతినిర్మించవలసిన అవసరం ఎంతోఉందని ఆయనఅన్నారు.

గోదావరి నదికి ఇరువైపులా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడంజరుగుతుందని కూడా శ్రీ వెంగళరావు ప్రకటించారు.

ఆయన నిన్న ఇక్కడ పాడి,పాకెట్టుకు పశుగణాభివృద్ధి కేంద్రానికి, చిన్న తరహా రైతుల అభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేశారు.

కోతులవాగు రిజర్వాయరుకు శంకుస్థాపన

అశ్వారావుపేట సమితిలోని తిరుమలకుంట గ్రామం దగ్గర కోతులవాగుపై నిర్మించతలపెట్టిన రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

ఈ రిజర్వాయరు నిర్మాణానికి 10 లక్షల 50వేల రూపాయలు ఖర్చవుతుంది. ఇది పూర్తయిన తరువాత వెయ్యి ఎకరాల విస్తీర్ణానికి నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

ఈ రిజర్వాయరువల్ల ముఖ్యంగా గిరిజనులు ఎక్కువ ప్రయోజనం పొందుతారు

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పసంగిస్తూ, చిన్న తరహా నీటివనరుల పనుల కోసం, గొట్టపు బావులను త్రవ్వించడం కోసం గిరిజన సంక్షేమ నిధి నుండి ఈ ఏడాది ఖమ్మం జిల్లాకు 85 లక్షల రూపాయలను కేటాయించారని చెప్పారు,

చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల విభాగం చీఫ్ ఇంజనీరు శ్రీ పి. ఆర్. గోపాలకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

పట్టూత్ర పథకం క్రింద ఈ ఏడాది ఖమ్మం జిల్లాలో చిన్నతరహా నీటిపారుదల పథకాల పనులకు 43లక్షల రూపాయలను ఖర్చు చేస్తారని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమం జరుగడానికి ముందు ముఖ్యమంత్రి సత్తుపల్లిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

సుబ్రహ్మణ్యం ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వలసినదిగా అమెరికాను కుట్టో కోరే విషయాన్ని గురించి ప్రశ్నించగా, ఈసమస్య మళ్ళీ మొదటికి పోదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఉపసంహరణలో మళ్ళీ సంఘర్షణ జరగాలా లేక సీమా ఒప్పందంతో ప్రారంభమైన సంబంధాల మెరుగుదల కృషి కొనసాగాలా అనేదే అసలు ప్రశ్నఅని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

పాకిస్తానుకు ఆయుధాలు సరఫరా చేయడంవల్ల సంబంధాలు మెరుగు పడవనేది భ్రాయం. కాబట్టి సీమా ఒప్పందంతో వెంకొన్న వాతావరణం అదే విధంగా కొనసాగి బలపడేటట్టు చూడడమా లేక మళ్ళీ ఘనుకదారి పట్టేటట్టు చేయడమా అనే విషయాన్ని తేల్చుకోవలసినది అమెరికాయే నని ఆయన చెప్పారు

కాలం చెల్లిన ఆయుధాల స్థానే కొత్త రకం ఆయుధాలు సమకూర్చుకోవడానికి పాకిస్తాన్ యత్నించడం సమర్థనీయంకాదా అని ప్రశ్నించగా, ఉభయదేశాలూ పరస్పర సహకారంతో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసుకోవడమే ముఖ్యమని భావిస్తున్నానని ఆయన చెప్పారు.

"ఆయుధ పోటీ ప్రోత్సహిస్తే, అమెరికన్ ఆయుధ పరిశ్రమలవారు లాభాలు గడించవచ్చు కానీ ఉపఖండంలో పరిస్థితి తల్లకిందులవుతుంది" అని ఆయన అన్నారు.

భారత-అమెరికా సంబంధాలు మెరుగు పడుతున్నందుకు సంతోషమనీ, అమెరికా విదేశాంగశాఖ నిర్మాణాత్మకమైన వైఖరి తీసుకోగలదనీ, ఈభావావరణం కొనసాగగలదనీ ఆశిస్తున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన సదస్సుపై రేడియో నివేదిక

హైదరాబాదు, జనవరి 18

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "సామాజిక మార్పు సాధనలో కమ్యూనికేషన్స్" అనే విషయంపై నిర్వహించబడిన సదస్సు విశేషాలను వివరించే ఒక నివేదికను ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఈనెల 19వ తేదీరాత్రి 9గంటల 15 నిమిషాలకు ప్రసారం చేస్తారు ఉస్మానియా విశ్వవిద్యాలయ పత్రికా రచన విభాగం అధిపతి శ్రీ ఎస్. ఐషీరుద్దీన్ ఈనివేదికను చదువుతారు.

ఆకాశవాణి హైదరాబాదు ఏ కేంద్రం నుంచి ఈ కార్యక్రమాన్ని వినవచ్చు.

రేవు కార్మికుల సమ్మె

(1వ పేజీ తరువాయి)

నష్టం వస్తుందనగా, రేవు కార్మికులకు ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు తాత్కాలిక సహాయాన్ని లభింప జేయడంవల్ల అదనంగా 24 కోట్లు నష్టపోవలసి వస్తుందని అధికారుల అంచనాలు తెలియజేస్తున్నాయి.

సమ్మెకాలంలో సరుకులపై వెలించవలసిన డెమరేజి తదితర బర్చులకుగాను రోజుకు 50 లక్షలు నష్టం సంభవిస్తుందని కూడా అధికారులు అంచనాలవల్ల తెలుస్తున్నది.

రెపటి సమావేశంలో సమ్మె పరిష్కారం అవకాశాలు ఏర్పడవచ్చునని కార్మిక సంగాలవారు రేవు యాజమాన్య వర్గాలవారు కూడా ఆశిస్తున్నారు.

మద్రాసులో రేవు కార్మిక నాయకుడు శ్రీ ఎ.ఎస్.కె. అయ్యంగారి ఒక ప్రకటన చేస్తూ సామరస్య ధోరణిలో ఈ సమ్మె పరిష్కారం కాగలదని విశ్వసిస్తున్నాను అన్నారు సమ్మె సంఘర్షణ విజయవంతం సాధించడం, షిప్పింగ్ మంత్రి కార్మిక నాయకులకు దర్శనకై ఆహ్వానించడం పరిణామాలు మూడు కార్మిక సమాఖ్యల నాయకులు సంప్రదించుకొని తర్వాత మంత్రి కలుసుకొని సమ్మెకు పరిష్కార మార్గాన్ని సూచించాలని ఆయన అన్నారు.

కలకత్తా పోర్టు చైర్మన్ శ్రీ మిత్రా నేడొక ప్రకటన చేస్తూ రేవుకార్యకలాపాల నిర్వహణకై సైన్యాన్ని రప్పించే ప్రయత్నాలు చేయదలచడంలేదని అన్నారు. కలకత్తా రేవు ప్రాంతంలో యిప్పటికే 2600 రైల్వ



సు ప్రసిద్ధ సినీనటుడు శోభన్‌బాబు జన్మదినోత్సవ సందర్భంగా సంక్రాంతివాడు లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో సభ జరిగినప్పుడు తీసిన చిత్రం. సినీగోయర్స్ కార్యదర్శి వి. కిషన్ శ్రీయుతులు ఎన్, వి యన్. ప్రసాదరావు శోభనబాబు, కేంద్ర మంత్రి శ్రీ జి. వెంకటస్వామి, తెలంగాణా అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ సి. జగన్నాథరావు చిత్రంలో ఉన్నారు

దేవుడు చేసిన పెళ్లి

శ్రీ లక్ష్మీ పొడక్షన్స్‌వారి "దేవుడు చేసిన పెళ్ళి" చిత్రాన్ని గొల్లపూడి మారుతీరావు వ్రాసినకథ అసంగతంగా ఉన్నది

పెళ్లాం స్థానంలో అదే రూపంతల మరో వ్యక్తి ప్రవేశించి రెండు దశాబ్దాలపాటు సంసారం చేసినా దర్శకుడు అనుమానం కూడా తెలుగక పోవడం విధిఆడనాటకమని ఎన్ని సన్నివేశాలు కల్పించినా కృత్రిమంగానే ఉంటుంది. ఆ ఒక్క లోపాన్ని విస్మరిస్తే రామారావు వాసుకున్న స్క్రీన్‌ప్లే పటిష్టంగా ఉన్నది. చిత్రీకరణ బాగున్నది కేరళలో అందమైన ప్రకృతి దృశ్యాలమధ్య సహజ నాతావరణంలో ఎక్కువభాగం చిత్రీకరణ జరిగింది. పాటలు ఓ మోస్తరుగా బాగానే వున్నాయి. కన్నప్పరంగుల ఫోటోగ్రఫీ చిత్రానికి ప్రత్యేకాకర్షణ. జమిని కలర్ లేబొరేటరీవారు రంగులకు మెరుగులు దిదారు

ఎ. పూర్ణచందరావు నిర్మించిన ఈ చిత్రాన్ని లక్ష్మీవారు విడుదల చేశారు.

* * *

"ఆజ్‌నహీంతోకల్"కు పాట చిత్రీకరణ

శ్రీమా పొడక్షన్స్ వారు తమ తన్ మన్‌కలర్ చిత్రం "ఆజ్‌నహీంతోకల్" కోసం బొంబాయి పరిసరాలలో వారం రోజులపాటు షూటింగ్ జరిపారు. ఈ షెడ్యూల్‌లో దర్శకుడు రాజన్‌కపూర్ ఒక పాటను చిత్రీకరించారు. నీతుసింగ్, రంజీత్ షూటింగ్‌లో పాల్గొన్నారు. విఠల్ భాయి పటేల్ వ్రాసిన ఆ పాటకు సర్దార్ మలిక్ స్వరకల్పన చేశారు. ఆశాభోంసే పాడారు. కె. వి నారాయణన్ స్క్రీన్‌ప్లే వ్రాసిన ఈ చిత్రానికి పాగర్ కుమార్ సంభాషణలు వ్రాశారు. వినోద్‌లన్నా దీనిలో కథానాయకుడు. బిందు, రజాక్ మురాద్, రేణు కూడా నటవర్గంలో ఉన్నారు.

26 వ తేదీనాడు సినీ గోయర్స్ అవార్డుల సభ

ఆంధ్ర పదేశ్ సినీగోయర్స్ అసోసియేషన్ నాల్గవ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం జనవరి 26వ తేదీ రాత్రి 7-30 గంటలకు లాల్‌బహదూర్ స్టేడియంలోని ఇండోర్ గేమ్స్ స్టేడియంలో జరుగుతుంది. కేంద్ర సమాచార ప్రసారశాఖామంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ అవార్డులను అందజేస్తారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జింగరావు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ జి వెంకటస్వామి సభను ప్రారంభిస్తారు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పిరతల రంగారెడ్డి సోవనీర్‌ను ఆవిష్కరిస్తారు మంత్రులు శ్రీ టి అంజయ్య శ్రీ జె చొక్కారావు పాల్గొంటారు.

ఈ అవార్డుల ఉత్సవానికి ఎన్ టి రామారావు శోభన్‌బాబు వాణిశ్రీ. జమున. రాజబాబు, రమాప్రభ, లక్ష్మి, జేబీ రాణి, మాస్టర్ రాము, గుమ్మడి, సత్యనారాయణ. అంజలిదేవి దర్శకులు లక్ష్మీదీపక్, విశ్వనాథ్, నిర్మాతలు రామానాయుడు, కె. రాఘవ, జి హనుమంతరావు సంగీత దర్శకులు అదినారాయణరావు. నేపథ్యగాయకులు సుశీలబాలసు బహ్మణ్యం హాజరవుతారని అసోసియేషన్ కార్యదర్శి బి కిషన్ తెల్పుతున్నారు

ఈఅవార్డుల పదానోత్సవానికి అందరూ హాజరవడానికి వీలుగా 25, 10, 6 రూపాయల టిక్కట్లు ఏర్పాటు చేసినట్లు కూడా ఆయన తెలిపారు అవార్డుల ప్రదానం తర్వాత కుమారి ఉమాభారతి నృత్య ప్రదర్శన. రాజ్‌బాబు హాస్య ప్రదర్శన వుంటుందన్నారు.

ఆ మర్నాడు జూబిలీహాలులో "రాష్ట్రంలోదిన చిత్ర పరిశ్రమఅభివృద్ధి" అనే అంశంపై సినీగోయర్స్ ఒక సెమినార్‌ను ఏర్పాటుచేస్తున్నారు. ఆ సెమినార్‌కు బి కె గుజ్రాల్ ప్రారంభోత్సవం జరుపుతారు. పరిశ్రమ ప్రముఖులు, అధికారులు. పత్రికా పతినిధులు, సినీగోయర్స్ సెమినార్‌లో పాల్గొంటారు.

* * *

"ఎంప్లీచెర్"కు సినీ క్లబ్ బహుమతి

బదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శించిన చిత్రాలలో జూరీ నిర్ణయించిన ఒక చిత్రానికి బంగారు పుతిబహుమతి ఇవ్వడానికి కలకత్తా సినీక్లబ్ నిర్ణయించినది. ఆబహుమతి "పెంచి చిత్రం "ఎంప్లీచెర్"కు లభించినది. పియర్ పౌల్ దానికి దర్శకత్వం వహించారు కేంద్ర సమాచారశాఖ కార్యదర్శి శ్రీ ఎ జె కి ద్వాధ్ ఏర్పాటు చేసిన విందులో ఈ బహుమతిని అందజేశారు.

* * *

హరీన్ నిర్మిస్తున్న చిత్రం "ఖుర్బానీ"

సు ప్రసిద్ధ కవి, నాటకకర్త, నటుడు హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ నిర్మాతగా మారారు ఆయన "ఖుర్బానీ" (త్యాగం) అనే చిత్రాన్ని శక్తిపూర్, ప్రభావ అజీత్ రాష్ట్రాలలో నిర్మించబోతున్నారు. మార్చిలో షూటింగు ప్రారంభిస్తారు. ఎల్. డి మనోహర్ దర్శకత్వం వహిస్తారు. మదన్ మోహన్ సంగీత దర్శకుడు.

చిత్రభూమి

భిన్నాభిరుచులను సంతృప్తి పరచే చిత్రాల నిర్మాణం

—అక్కినేని సూచన

ప్రేక్షకుల అభిరుచులు దినదినానికి మారిపోతున్నాయనీ మారిపోతున్న ప్రేక్షకుల విభిన్న అభిరుచులను సంతృప్తి పరిచే చిత్రాలను ప్రేక్షకులలో వుత్సుకతను పెంపొందించేవిధి చిత్రాలనునిర్మించాలని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన ఆంధ్ర పదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ 24వ వార్షిక మహాసభలో అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.

నాలుగొల్లులోని శ్రీ బొడాడ వెంకటరావు గుప్తా మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరిగిన బహ్మాండమైన ఈ మహాసభకు పాలకొల్లు పరిసర ప్రాంతాలలోని దాదాపు 20 గ్రామాల నుంచి ప్రజలు హాజరైనారు సభకు ఆంధ్ర పదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ బి వి పి గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర పదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 1973వ సంవత్సరానికి జరిపిన ఫిలిం బ్యాలట్‌లో "ఫతములు"గా ఎన్నికైన సినీ కళాకారులు అక్కినేని నాగేశ్వరరావు వాణిశ్రీ వాగభూషణం రాజబాబు సత్యనారాయణ. చంద్రమోహన్, జయంతి, ప్రసాదిబాబు ప్రమీల వేషధారులుగా ఎస్ జానకి "తాతమనవడు" నిర్మాత కె. రామచంద్రదర్శకుడు కె విశ్వనాథ్ రచయిత, దర్శకుడు దాసరి నారాయణరావు, సంగీత దర్శకుడు పి ఆదినారాయణరావు పభృతులు హార్దికబహుమతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుర్లపాటి కుటుంబరావు నిర్వహించారు. తొలుత పాలకొల్లు ఫిలింఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె వి ఆర్. కృష్ణాజీ స్వాగతం పలికారు

సభాధ్యక్షులు డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ప్రేక్షకులు ఎలాంటి చిత్రాలను పోత్సహిస్తే అలాంటిచిత్రాలే రాగలవని అందువల్ల ప్రేక్షకులు తమ అభిరుచుల స్థాయిని పెంపొందించుకోవాలని కోరారు

రాష్ట్ర రెవిన్యూమంత్రి పి. నరసారెడ్డి సభను ప్రారంభిస్తూ ప్రేక్షకులలో ఉత్తమాభిరుచులను పెంపొందించడానికి ఆంధ్ర పదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు

తదనంతరం సినీకళాకారులు ఒకరితరువాత మరొకరికి బహుమతి ప్రదానం చేయడం తమకు జరిగిన సన్మానానికి సినీ కళాకారులు సాంకేతిక నిపుణులందరు ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలియజేశారు

అనంతరం బర్కిలీ కంపెనీవారు నాగేశ్వరరావు. రామారావుల నటజీవితంపై జరిపిన వ్యాపార పోటీలో విజేతలకు అక్కినేని నాగేశ్వరరావు చంద్రమోహన్ ఎస్. జానకి, కె రామనాథ్, ప్రసాదిబాబు అల్లు రామలింగయ్యలు బర్కిలీ అవార్డులను ప్రదానం చేశారు

సినీనటుడు అల్లు రామలింగయ్య ప్రసంగిస్తూ తమ స్వస్థలం పాలకొల్లులో ఇంతటి బ్రహ్మాండమైన సభ జరగడం ఎన్నడూ చూడలేదని అన్నారు ఈఏర్పాట్లను చేసిన వారిని అభినందించారు పాలకొల్లు ఫిలింఫాన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్ ఎస్. పకాశరావు వందనసమర్పణ చేశారు

మొదటిరోజు సభ

ఆంధ్ర పదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 24వ వార్షిక మహాసభ జనవరి 11వ తేదీన ఉదయం పాలకొల్లులో శ్రీ ఎన్ వి ఎన్ ప్రసాదరావు పతాక ప్రతిష్ఠాపనతో ప్రారంభమయింది

సాయంత్రం ఓపెన్ ఎయిర్ థియేటరులో జరిగిన బహిరంగసభకు ప్రముఖ సినీనటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ మన చలన చిత్రాలలో అసభ్యత ఎక్కువగా దొరుతున్నదని బాధపడవలసిన పరిస్థితి లేదనీ; పొరుగు చిత్రాలు మరీ మోతాదుగా ఉంటున్నవని మన చిత్రాలలో కొన్నింటిలో మాత్రమే వస్తున్న అసభ్యతను మనం తొలగించవచ్చునని అన్నారు. ప్రముఖ సినీనటుడు అల్లురామలింగయ్య మహాసభను ప్రారంభిస్తూ చలనచిత్ర పరిశ్రమకు ఆంధ్ర పదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ యిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు.

తొలుత పాలకొల్లు ఫిలింఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె పి ఆర్ కృష్ణాజీ స్వాగతం చెప్పారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రావూరి వెంకటరావు సుబ్బారావు సర్దార్ నరహరిసెట్టి సూర్యనారాయణ ప్రసంగించారు.

సందేశాలను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుర్లపాటి కుటుంబరావు చదివారు.

కాన్సరెన్సు కమిటి అధ్యక్షులు శ్రీ పల్లరాజా వందన సమర్పణ చేశారు. పిమ్మట విజయవాడ నటరాజ నృత్య నికేతన్ విద్యార్థినులు కుమారి ప్రేమజ్యోతి కుమారి రాధిక, కుమారి అనూరాధ నృత్య ప్రదర్శన చేశారు. కుమారి తాయారాణి లలిత సంగీత కచేరి జరిపారు.

తీర్మానాలు

ఉత్తమ చిత్రాలకు వినోదం పన్నును ఎక్సయిజ్ పన్నును రద్దుచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ మహాసభ తీర్మానించింది చలన చిత్రాలలో అసభ్యతకు పోత్సాహమిస్తున్న "ఎ" సర్టిఫికెట్టును రద్దుచేయాలని తీర్మానించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్ష ప్రధానకార్యదర్శులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి శ్రీ తుర్లపాటి కుటుంబరావులను రాష్ట్రఫిలిం అవార్డు సబ్జెక్టు కమిటీలలో అధ్యక్షులుగా సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి సినీకళాకారులందరు హాజరైన ఈ సభలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో జరగడానికి దోహదం చేసిన పాలకొల్లు పరిసర గ్రామాల ప్రజలకు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినందనలు తెలియజేశారు

రామయ్య తండ్రి

తొమిదీ పిక్చర్స్‌వారి "రామయతండ్రి" చిత్రానికి పద్మనాభరావు వ్రాసిన కథ పరమ గందరగోళ నిర్మాత మలిమాల ఎం. ఎస్ రెడ్డి చిత్రానువాదం సంభాషణలు స్వయంగా వ్రాసి దాన్ని మరింత తికమకగా తయారు చేశారు. కథ రాంబాబు అనే పసిబాలి చుట్టూ తిరుగుతుంది. చిన్నతనపెద్దదక్కుగా ఉన్న రామయ్యఅనే నౌకరు తలి వద్దన్నా వినక పసివాడని వాళ్ళింటి తినుకుపోతే పులిలో కూర్చోబెట్టి నదిలో గంతులు వేసాడు పిల్లవానితోసహా పులి కొట్టుకు పోతుంది దాంతో రామయ్యకు మాలిపోతుంది యజమాని ఇంట్లోంచి తరిమేసాడు స్వగ్రామానికి వెళ్ళి ఎనకోసం కాచుకుని ఉన్న లక్ష్మిని పెళ్ళాడి పెద్దాడు తీరయాత్ర చేసుకుంటగా లక్ష్మి భద్రాచలంలోపిలవాడికిచ్చి మూడుంద రామయ్యకు మాట తిరిగి వస్తుంది పిలవాడు చేతిలో పులుమచ్చచూపి కొట్టుకు పోయిన పసివాడు మళ్ళీ పుట్టాడని ఆయనను తన యజమానిగా భావించి కాలుకడిగి పెట్టనీకుండా పెంచుతాడు ఇలోపల యజమాని భార్యకు పిచ్చిక్కుతుంది ఆమె రావు బతుకుల్లో ఇందని తెలిసి రామయ్య వాళ్ళ కొడుకు బతికే ఉన్నాడని చెప్పి ఈ పిలవాడు అప్పగిసాడు ఆమె ఆరోగ్యం బాగుపడుతుంటగా పిచ్చికూడాకుదురుతుంది తర్వాత అసలు పిల్లవాడు దొరుకుతాడు. చివరకు పిల్లలిద్దరూ ఒకచోట చేరడం, ఒకడు దుర్మార్గాలు చేసుకోవడం, విలన్‌గా తయారవడం, గొడవ, రక్తపాతం. రక్తదానం జరిగాక నిజం బయటపడుతుంది రామయ్య జీవితంతోపాటు కథ ముగుస్తుంది

కథలాగే నటనకూడా నాసిగా సాగలేదు. రామయ్య పాత్రలో నారాయణమూర్తి లేదనుకున్నా ఒడుదుడుకులు తప్పలేదు. ఫౌధ జయంతి ముగ్ధత్వం చూపబోవడం వింగా కనిపిస్తుంది రంగనాథ్ ముఖంలో భావాలు కనిపించవు. పభ అప్పుడే అరవనటీమణుల ఊపులు, మాట విరుపులు అలవరచుకుంది బాలనటులు రాము. రమేష్ బాగున్నారు.

చిత్రంలో తొమ్మిది పాటలున్నాయి అన్నీ మల్లిమాల వ్రాసుకున్నవే సత్యం సంగీతం సమకూర్చారు సామాన్యంగా ఉన్నాయి. కె. యస్. ప్రసాద్ ఛాయాగ్రహణ దర్శకత్వం వహించారు. జమినీ వారు వ్రాసిన ఈస్‌మన్ కలర్ చిత్రమన్నారు. అయినా కనువిందుగాలేదు

బి వి. ప్రసాద్ దర్శకత్వంలో చెప్పుకోదగినదేమీ లేదు శ్రీ నేవనల్ ఆర్ట్ పిక్చర్స్‌వారు దిన్ని విడుదల చేశారు

* * *

మృగతృష్ణకు లక్నోలో ఔట్‌డోర్ దృశ్యాలు

జగదీశ్‌నహతా నిర్మిస్తున్న నహతా ఫిలిమ్స్ వర్ణచిత్రం "మృగతృష్ణ" కోసం ఇటీవల లక్నోలో నాలుగు రోజులపాటు షూటింగ్ జరిపారు. జలాల్ ఆగా, టామ్ ఆల్టర్, ఉదయకుమార్‌తో పాటు కొన్ని సైనిక బటాలియన్ ఈ దృశ్యంలో పాల్గొన్నాయి ఆర్. ఎన్ జక్లాచిత్ర దర్శకుడు యోగితాబాలి రాకేశ్‌పాండే. మనిషా, నమత, దీనాపాఠక్, దర్శన్‌ఆరోరా, జపి దీక్షిత్ నటవర్గంలోఉన్నారు బేబీనీనా నహతా ఒకపాత్ర నిర్వహిస్తున్నట్ట. హేమమాలిని ఒకతెగ నటిగా పాల్గొంటున్నది.

శంకుసేన్ పాటలు వ్రాసి సంగీత దర్శకత్వం నిర్వహించారు ఆర్. సి. రావు ఛాయాగ్రహణ దర్శకత్వం వహిస్తున్నారు.



లిచెన్‌సా

వాడండి

TG

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భవిపోణకు సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
వేవిళ్ళకు మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు శీఘ్రవృద్ధికి
సౌభాగ్య శొంఠి
72 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన పొటెన్సులు
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాస్-14
ఏజంటు:-
సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ.

సంపదించండి 150 సంవత్సరాలు
డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్. పి
బలము శక్తి అన్ని విధములైన బలహీనతలను
నమ్మకంగాను పత్రికంగాను నయం చేయగల నిపుణులు. వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి విశిష్ట వంశపారంపర్యమని మరువకండి
సంప్రదించువేళలు: ఉదయం 9-00 నుండి 1-00 గంటల సాయంత్రం 6-00 నుండి 8-00 గంటలు.
మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401
మొదటి అంతస్తు వెంకటేశ్ టాకీస్ ప్రక్కన, నారాయణగూడ. హైదరాబాదు-29.

ప్రతి గృహిణికి
రహస్యపు పాడి



అమూల్ మిల్క్ పౌడర్ మీకు
పాలకి కొరత లేకుండా సరఫరా చేస్తుంది.

ఇది చాలా అనుకూలమైనది. సర్వదా స్వచ్ఛమైన పాలు మీ ఇంటిలో లభిస్తాయి. శుద్ధంగా నీరుచేయబడిన అమూల్ మిల్క్ పౌడర్ దగ్గరుంచుకో మీ దగ్గర ఉంచుకోండి.
టీ, కాఫీ, మిల్క్‌షేక్స్, పుడ్డింగ్స్, పెరుగు, పాయసం, హల్వా, కేక్స్, గులాబ్ జామ్ క్రీమ్ చిక్కనైనది. కొంచెం కూరలకి కలపండి మీగడ తయారవుతుంది. అమూల్ మిల్క్ పౌడర్‌ని, పిక్‌నిక్‌లకి, ప్రయాణాలకి మరియు సెలవల్లో వెంట తీసుకెళ్ళండి. కోల్డ్‌లాగా మంచి అమూల్ మిల్క్ పౌడర్‌తో ఆనందించండి.

అమ్మకము చేయించువారు:
ది గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్.

ASR/AMP-18

పూర్తి యౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స జేయబడును. నరములు బలహీనతకు వెంటనే ప్రఖ్యాతి గాంచిన డా॥రాజా ఎం.ఏ.ను సంప్రదించి కోల్పోయిన జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి అర్జంటు కేసుల విషయంలో 12 గంటల సమయం చాలును. వేళలు: ఉ॥ 9-00 నుండి రాత్రి 9-30.
రాజా డిస్పెన్సరీ
స్టేషన్‌రోడ్ కాచిగూడ. పభాత్ టాకీస్‌వద్ద
హైదరాబాద్-27. ఫోన్: 62519

కర్కశంగా, గరుకుగా ఉండే పళ్ళపొడులు మీ పళ్ళకు చిగుళ్ళకు హానికలిగించవచ్చు



కాల్గేట్ టూత్ పౌడర్‌తో
మీ చిగుళ్ళను, పళ్ళను
కాపాడుకోండి. చెడుశ్వాసను
కూడా అరికట్టండి

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది.

TP.6.24 TL

నేడే ఆఖరి రోజు
మిల్లు రేట్లకు
అపురూపమైన రకాలను కొనుగోలు చేయండి!
అఖిల భారత చీరెల ఎగ్జిబిషన్
అఖిల భారత చీరెల తయారిదార్ల గొప్ప సందార యూనిట్
ప్రదేశం:-నియో మైసూర్ కేఫ్ కాంపౌండ్
నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాదు

మీ పాపాయికి అనవసరంగా మద్యపానం ఇవ్వడం మొదలు పెట్టాలేనన్న బాధే లేదింక!



టానిక్‌లు చాల మటుకు మాల్ట్‌తో కూడినవి లేక మద్యంతో కూడినవి. ఈ సత్యాన్ని చాల మంది తల్లిదండ్రులు గుర్తించరు మరి. వాని మీరు గుర్తించాలి. మద్యంలో ఆరోగ్యాన్ని పెంపొందించే ఏ పదార్థాలూ లేవని, ప్రపంచంలోని వైద్య నిపుణులు అభిప్రాయం ఎల్లప్పుడూ వ్యక్తం చేస్తూనే వుంది. అయితే, మాల్ట్‌లో ఉన్నాయనుకోండి.

ప్రతి స్పూన్ మాల్ట్‌ఫెర్రాల్‌లోను, మరే టానిక్‌లో లేనన్ని విటమిన్ సమతుల్యతలు ఉన్నాయి. ఇంకా దీనిలో ముఖ్యమైన బి కాంప్లెక్స్ విటమిన్లు, రక్తాన్ని శక్తివంతమైనదిగా చేసే ఇనుము, ఎముకలను పటిష్ట పరిచే కాల్షియం, ఆత్యధిక శక్తినిచ్చే మాల్ట్ సారము— చిన్న వయసులో ఉన్నవారికి ఆకలిని పెంపొందించేందుకు సహజమైన రుచితో కూడినది—ఉన్నాయి. ఇవన్నీ కలిసి నిరోధక శక్తిని, బరువునూ పెంచుతాయి. దీని మీకైన రుచిని పిల్లలంతా ఎంతో మెచ్చుకుంటారు.

షార్క్నాఫెర్రాల్®
శక్తివంతమైన నక్షత్రమైన ఆకలిని సమతూర్చేందుకు
ఆలెంబిక్ వారి విశ్వసనీయమైన ఉత్పాదన Alembic

షార్క్నాఫెర్రాల్—'అద్భుతమైన' ఫలితాలకు
సమృద్ధిగా శక్తి చేర్చబడిన టానిక్

mcm/ac/26 tel

ఈవారం గ్రహబలం

19-1-1975 నుండి 25-1-1975 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఏ. ఇనిస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు, వృషభంలో
శని మిథునంలో,
రాహువు వృశ్చికంలో,
రవి 25 వరకు బుధ,
శుక్రులు మకరంలో,
గురుడు 25 నుండి బుధ,
శుక్రులు కుభంలో,
చంద్రుడు మీన, మేష,
వృషభ, మిథునాల్లో

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1; ఏప్రిల్ 15-మే 14 మధ్య పుటిన వారికి)

ఈవారమంతా మీకు పోత్సాహాన్ని కల్గించేదిగా ఉంటుందనే చెప్పవచ్చు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు బాలాభాగం నిరాటంకంగా నెరవేరుతాయి. ఈవిషయంలో ఉన్నతస్థాయిగల మిత్రులసహాయ సహకారాలు మీకు తప్పక తోడు కాగల్గుతాయి. అరికి పరిస్థితి మీకు సంతృప్తినియగలదిగానే ఉంటుంది ఈవారమంతా మీదేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. మీ కుటుంబసభ్యులతో వ్యక్తుల కి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలుకూడా నెరవేరుతాయి శనివారంనాడు మీకేదైనా శుభవార్త అందవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 (మే 15-జూన్ 14మధ్యపుట్టినవారికి)

బుధ,గురువారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతాయి మిగతా రోజులలో మీరు తలపెట్టుకున్న పనులకు వ్యతిరేకత ఏర్పడుతుంది బాహాటాలు నడిపేప్పుడు ప్రమాదాలకు తావులేకుండా ఎంతో జాగ్రత్తవహించవలసియుంటుంది సౌమ్యమైనంత మరకు ఈ వారంలో ప్రయాణాలను వాయిదా వేయడమే మంచిది మీ కుటుంబసభ్యులతో వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కలగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం మీ ఆర్థికపరిస్థితి సర్వసాధారణంగా మీకు తృప్తినియగలదిగానే ఉంటుంది కాని ఖర్చులు విపరీతంగా ఉండటంవల్ల మీరేమీ నిలువచేసుకొనలేకుండుదు

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15-జులై 14 మధ్య పుట్టినవారికి)

డబ్బుకేమీ కొరత ఉండదు. తలపెట్టిన తలంపుగా ఏదో రీతిగా ఎక్కడో అక్కడ నుండిమీ దేతికి డబ్బుఅందుతూనే ఉంటుంది ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీరి వారాంతానికి తగినంత హెచ్చు మొత్తాన్ని నిలువచేసుకొనగల్గుతారు ప్రయాణాలు చేసేప్పుడు జేబు దొంగలపట్ల అప్రమత్తంగా ఉండడం అవసరం. మీరీ వారంలో తలపెట్టుకున్న పనులు కొన్ని అయినా నెరవేరుతాయి. కాని మీరు మీ ఆశయసిద్ధికి నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది అకారణంగా మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీరు ఏ పని చేయదలచినా దానికి ఎన్ని రీతిలోనూ ప్రోత్సాహం కనిపించదు మీ హితులనబడేవారే మిమ్మల్ని వ్యతిరేకిస్తూ నిరుత్సాహ పరుస్తుంటారు కాని మీరు మీ ఆత్మవిశ్వాసాన్ని చిరూపించుకొనవలసిన కాలంయిది ముందు మాపుతో పట్టుదలతో మీరు తలపెట్టినపనులను నివరి నివయంలో మీ మిత్రుల సహకారంతూడా తోడు అవుతుంది. అకస్మాత్తుగా ఈ వారం మీకు కొంత యిబ్బందిని కలిగిస్తుందనే చెప్పవలసి యున్నది ఏదోరీతిగా మీ దేతికి డబ్బు అందుతూనే ఉన్నా ఎప్పటికప్పుడు ధనాభావం ఏర్పడడం మీ మనస్సుకు ఆందోళన కలిగిస్తూనే ఉంటుంది

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1; ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుటినవారికి)

మీరిచారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు నిర్వహించదలచుతున్నా మీకు కొంతయినా అనుకూలత కనిపించేది గురు శుక్రవారాలలో మాత్రమే. మిగతా దినాలు మీకు కొంత విరుద్ధాభిప్రాయాన్ని కలిగించే సూచనలున్నాయి. మీఆత్మ పబోధానికి విన్నంగా ఏపనీ చేయకుండు. పనుకంలో పంతాలకూ పట్టింపులకూ ఏమాత్రం విలువనియడం మంచిదికాదు స్వసౌఖ్యం కోసం ఎదుటివారివద్ద తాత్కాలికంగా ఓటమిని అంగీకరించవలసి వచ్చినా దిగువస్థితితో ఆ సమయాన్ని నెట్టుకుచ్చివేయడం మంచిది మీ అరికి సితి మీకు హామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2 సెప్టెంబరు 15 అక్టోబరు 14మధ్య పుట్టినవారికి)

అకారణంగా మనస్సు బలహీనమై ప్రతిదీ ఒక సమస్యగానే కానవస్తుంటుంది ఏపని చేయడానికి ధైర్యంకాదు విధిలేమి మీ శరీరాన్ని మాత్రమే బలహీనం చేస్తుంది సౌమ్యమినంతవరకు ముఖ్యకార్యక్రమాలన్నిటిని రెండుమూడు వారాలు వాయిదావేసి తగినంత విశ్రాంతి తీసుకొనడం సర్వవిధాలా శ్రేయస్కరం సంగీత సాహిత్యాలగురించిన చర్చలు మీకు బృందంతో సమావేశాలు మీ మనస్సుకు ఊరటకలిగిస్తాయి ఎంతగా ప్రయత్నించినా మీకు అవసరమైనడబ్బు సకాలంలో మీదేతికి అందక కొంతయిబ్బందికి గురిచేసే సూచనలున్నాయి

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 15-నవంబరు 14మధ్యపుట్టినవారికి):-

సోమ మంగళ వారాలలో మీరు తల

(మిగతా రేపు పేజీలో)

మిగులు ధాన్యం నిల్వ చేసుకోడానికి అనుమతికై విజ్ఞప్తి

ఏలూరు జనవరి 18 (పి టి ఐ.)

లెవీ పూర్తిగా చెల్లించిన రైతులు మిగులు ధాన్యాన్ని తమవద్ద నిల్వ ఉంచుకొనేందుకు అనుమతించాలని పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జిల్లాపరిషత్తు సమావేశం తీర్మానాలపై చర్చించి ఆమోదించిన తీర్మానాలపై ఈ విధంగా విజ్ఞప్తి చేసింది.

మార్కెటింగ్ సహకార సంఘాల రైతుల దగ్గరి నుండి ధాన్యాన్ని కొనగోలు చేయాలని కూడా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

సమావేశానికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఏ బాపినీడు అధ్యక్షత వహించారు.

తమ అవసరాలకు సరిపోయే మేర ఉంచుకొని, మిగిలిన ధాన్యాన్ని రైతు సహకార సంఘాలు ఈనెల 20వ తేదీలోగా మార్కెట్‌లో విక్రయించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇటీవల జారీచేసిన ఉత్తర్వును ఈ సమావేశం తీవ్రంగా విమర్శించింది.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బాపినీడు ఈ ఉత్తర్వును విమర్శిస్తూ, దేశంలో పసుపు, ఆహార కొరత ఉన్న దృష్ట్యా రైతులందరూ తాము చెల్లించవలసిన లెవీ ధాన్యాన్ని సక్రమంగా చెల్లించవలసి ఉన్నదనీ, అయితే లెవీ ధాన్యాన్ని పూర్తిగా చెల్లించినవారుకూడా తమ మిగులు ధాన్యాన్ని ఈనెల 20వ తేదీలోగా చెల్లించాలనడం సరియైనది కాదని అన్నారు.

ప్రభుత్వానికి తాము చెల్లించే లెవీ చలనకు సవాలు కలుగుతుందన్న ఉద్దేశంతో మిల్లు యజమానులు, రైతులు ముందుకు వచ్చినప్పటికీ వారిచ్చే ధాన్యాన్ని మార్కెటు దగ్గర కొనుగోలు చేయడానికి సిద్ధపడడం లేదని ఆయన అన్నారు.

ధాన్యం కొనుగోలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల దగ్గరినుండి ధాన్యాన్ని కొనుగోలుచేయడానికి వేరే ఏర్పాటుచేయలేదు. అధికారంలో ఉన్న ప్రభుత్వం నిజంగా పేదా ప్రజలకు మేలు అయితే అది రైతులదగ్గరినుండి మార్కెటు ధర పథకం ధాన్యాన్ని కొనుగోలుచేయడానికి ముందుకు రావాలి, అని శ్రీ బాపినీడు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం ముందుకు రానంతవరకు మిల్లుల యజమానులు స్థానికి ధరల పథకమే రైతుల దగ్గరినుండి ధాన్యాన్ని కొనుగోలుచేస్తారనీ, దీనివల్ల కలిగే లాభం అటు వినియోగదారుకు, ఇటు ఉత్పత్తిదారుకు కాకుండా మూడోవాడికి చెందుతున్నదని ఆయన వివరించారు.

జిలాకు ఇటీవల వచ్చిన కేంద్ర హోమ్ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పరిస్థితినంతా వివరించి చెప్పడం జరిగిందని శ్రీ బాపినీడు అన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మృత్యుంజయరావుకూడా ఈసమావేశంలో ప్రసంగించారు.

ఉక్కు ఉత్పత్తి పెరుగుతున్నట్లు మంత్రి ప్రకటన

అసన్సోల్, జనవరి 18 (పి టి ఐ.)

ఉక్కు కర్మాగారాలలో ఉత్పత్తి పెరుగుతున్నదని కేంద్ర మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న దుర్గాపూర్‌లో పత్రికా విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ అన్నారు.

గతనెల్లో మార్చిలో 35,37,000 టన్నుల ఉక్కు ఉత్పత్తి అయింది.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో కోటి టన్నుల లక్ష్యాన్ని సాధించే విషయంలో సంశయం లేదని ఆయన అన్నారు.

గత సంవత్సరం భారతదేశం 10 లక్షల టన్నుల ఉక్కు మాత్రమే దిగుమతి చేసుకున్నదని ఈ సంవత్సరం సిలకల టన్నులకు దిగుమతి తగ్గగలదని ఆయన అన్నారు.

ఉక్కు దిమ్మెలు, కడ్డీలు, కమ్మీలు ఎగుమతి చేయడానికి అవ్వడ్లు కూడా వచ్చాయని ఆయన అన్నారు.

ఉక్కు కర్మాగారాలలో బొగ్గునిల్వలు తగ్గిపోతున్నందుకు మాత్రం మంత్రి ఆందోళన ప్రకటించారు.

కాస్మోపాలిటన్ ఎంప్లాయీస్ సాంస్కృతిక సంఘం ఎన్నికలు

హైదరాబాద్ జనవరి 18

కాస్మోపాలిటన్ ఎంప్లాయీస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల శ్రీ జి. శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై 1975 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ జి ఈశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్: శ్రీ జి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ సి అమర్‌నాథ్ ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. గోపాల కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శులు: శ్రీ పి. ఆంజనేయశర్మ, శ్రీ జి ఎస్.ఎస్.శర్మ అర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీయుతులు వి. ఎస్. సోమయాజులు, ఎస్. రాజేంద్ర నాయుడు, ఎస్.ఆర్ మోహన్, పి రత్నం డి. ఎస్. రాసు, కోశాధికారి: శ్రీ జి. చంద్రయ్య.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కె దనుంజయరావు, జి రామ్‌మోహనరావు, ఎస్. కనకారావు, వి ఎస్ శాస్త్రి పి ఎస్. ప్రసాద్, రాజేంద్రప్రసాద్, ఎ. కోదేశ్వరరావు, వి. రామలింగేశ్వరరావు.

నగరంలో నిరుద్యోగ యువకుల దొంగతనాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 18

నిరుద్యోగులైన యువకులు వివరక దొంగతనాలు ఎటి నేరాలకు పాల్పడుతున్నారు.

ఈ కొత్తరకం నేరస్తులు ఇంద్ర భవనాలు, ఇళ్లు కొట్టి దొంగతనాలు చేస్తున్నట్లు అధికారవర్గాలవారు తెలియజేశారు. ఈనెల మొదటివారంలో ఇలాంటి రెండు సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి

నిరుద్యోగులైన నలుగురు యువకులు ఈనెల 8న సికింద్రాబాద్‌లోని బాకారంలో ఒక ఇంజనీరింగ్ దుకాణం, తలుపులు బద్దలుకొట్టి మూడువేల ఇరువందల రూపాయలు ఎత్తుకెళ్లే ఒక ఎలక్ట్రిక్ మోటారును ఇతర వస్తువులను దొంగిలించారు.

వీరిలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసారు దొంగిలించిన సామగ్రిలో అధిక భాగాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరారిలో ఉన్న మరో నిందితుని కోసమై పోలీసులు గాలిస్తున్నారు

అదేరోజు అర్ధరాత్రి ముషీరాబాద్ పాంతంలో ఒక విదేశీయుని ఇంటినుండి ఇద్దరు యువకులు 2700 రూపాయల విలువచేసే బట్టలు గడియారం దొంగిలించారు అన్వర్ అలీ అనే కళాశాలలో చదువుతున్న బాగారెడ్డి విద్యార్థి ఇటీవలి సమయంలో ఉద్యోగులు వీటిని దొంగతనం చేశారు ఈ ఇద్దరినీకూడా పోలీసులు అరెస్టుచేశారు

జగిత్యాల' సాహితీమిత్ర దీప్తి' అధ్వర్యంలో మినీకవితల పోటీ

జగిత్యాల, జనవరి18

'మినీ కవితల పోటీ ఇరుపాలని ఇక్కడి సాహితీమిత్ర దీప్తి' సంస్థ నిర్ణయించింది.

ఈ పోటీలో ఉత్తమమైనవిగా ఎంపికైన 50 కవితలకు ఒక్కొక్క దానికి 10 రూపాయల చొప్పున నగదు బహుమతులను ఇస్తారు.

'చైతన్య దీప్తి-2' అనే పేరుతో వీటిని సంకలన గ్రంథంగా ప్రచురిస్తారు. కవితలు 15 పంక్తులను మించరాదు. పోటీలో పాల్గొనగోరేవారు పి బ్రవరి10వ తేదీలోగా సంస్థ అధ్యక్షునిపై జగిత్యాలకు తమకవితలను అందజేయవలసి ఉంటుంది.

సి. నారాయణరెడ్డికి మల్యాలలో సన్మానం

కరీంనగర్, జనవరి 18 (వార్త)

"రైతుగానుండి దురదృష్టవశాత్తు రైతుగా సాగకపోయినా తెలుగుదనాన్ని నింపి గ్రామీణ కవితల్ని కవిత్వంగా వ్రాసుకొన్నాను నేను మిమ్మల్ని ఎగిరివాయనున్నను మరువలేను. తెలంగాణాలో పుట్టినందుకు నా జీవనం నా మనుషులను నుడికారాన్ని తెలంగాణాలోనిపల్లెకుబడిని, నుడికారాన్ని కవిత్వంగా వ్రాస్తున్నాను" అని డాక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు.

ఈనెల 12నతేదీన మల్యాల సమితిలో అభిమానులు ఏర్పాటు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ శ్రీ నారాయణరెడ్డి వ్యవసాయ రంగంలో ముందిండ్ల వేసిన సమితికి విశ్వవ్యవసాయరంగంలోనూ దండ వేయడం మరువరాదని అన్నారు

శ్రీ నారాయణరెడ్డికి ఆహ్వాన సంగ్రహ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ దామోదరరావు, వేములవాడ పదవారు, దుబ్బాక, వేములవాడ పూలరింపి సన్మానించారు

శ్రీ అవ్వాజి గౌతమరావు సభను పాంతకీసూ సం పదాయక విరోధులుకూడా శ్రీ నారాయణరెడ్డి కవితలకు జోహారుర్పించడం, సినీజగత్తు సుందరమైన కవిత్వాన్ని పోషించడం, జరి సాహితీ పతిత విదర్శనమని అన్నారు.

సికింద్రాబాద్‌లోని సరూర్ పటేల్ కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ తిరుమల శ్రీనివాసాచార్య పసంగిస్తూ హనుమాజీపేట నుండి గోల్కొండదాకా ఎగసిన మానిషి సన్మానం చేయడం ముదావహమని. ఆయన కవితాశక్తి అవే జగ ప్రవహిస్తుందని నారాయణరెడ్డి చైతన్యం, పౌరుషాల మేళవింపు అని అన్నారు

సభకు అధ్యక్షత వహించిన అలిన పోతన శ్రీ జానమామలై వరదాచార్యులు పసంగిస్తూ ప్రజల భాషాన కవిత్వం ఉండవలిగిందంటే అదుకు రెడ్డి కవితా పథానం ఉందని అన్నారు

శ్రీ యం.వి. నరసింహారెడ్డి, నారాయణ రెడ్డిని సభకు పరిచయం చేశారు

మల్యాల సమితి అధ్యక్షుడు శ్రీ పదుగుటి మలారెడ్డి స్వాగతం పలికారు.

వేములవాడ సమితి అధ్యక్షుడు శ్రీ భగవంతరావు, 'క్రాంతి' మాస పత్రిక సంపాదకుడు శ్రీ గట్ల ఆనందరెడ్డి, శ్రీ శోపెల సంపత్కుమారాదార్యులుకూడా పసంగించారు

అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో శ్రీయుతులు చొప్పకట్ల చంద్రమౌళి తిరుమల శ్రీనివాసాచార్య, గట్ల జనార్దనరెడ్డి, వి. శేషరావు వేదాంతాచార్య, టి.వారిది కనపరి లక్ష్మీనరసయ్య, గర్రెపల్లి సత్యనారాయణరాజు పురాణం రామచంద్ర ప్రభృతులు పాల్గొన్నారు

శ్రీ యం వి నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

ఆధ్యాత్మికచింతనారాహిత్యం వల్ల సమాజానికి అరిష్టం

కాకినాడలో గురుకులానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ త్రిదండి స్వామి అభిభాషణ

కాకినాడ, జనవరి 18

ఇక్కడి ఇంజనీరింగ్ కళాశాలకు ప్రక్కన విష్ణుసేవాశ్రమం స్థలంలో నిన్న త్రిదండి శ్రీమన్నారాయణ జియ్యరుస్వామి "యస్కెఫ్" గురుకుల పబ్లిక్ స్కూలు భవనానికు శంకుస్థాపన చేసారు

"సర్వ శాంతి శాంతికతువు" సందర్భంగా ఈ స్థలంలోనే శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయమునకు శంకుస్థాపన చేసారు. ఆ స్థలంలోనే 500 మంది పిల్లలకు మెట్రిక్యులేషన్ వరకూ గురుకుల పద్ధతిలో విద్యగరపే పబ్లికుస్కూలు నిర్మాణానికి, హాస్టలు భవనానికి పారంభోత్సవం సందర్భంగా శాంతిహోమంక్రతువు జరిగాయి

శ్రీమన్నారాయణ జియ్యరుస్వామికి వేదపండితులు వేద మోపతో ఎదురేగి దాల్ల వీరరాగవరాజు, పెదా యోగానందరావు స్వాగతం పలికారు ఆశ్రమంలో శ్రీ సాంబివెంట శ్రీ వేదవ్యాస్ "ముముక్షు" అధిపతులు శ్రీ లక్ష్మణ యతీంద్రులు శ్రీ ఎక్కిరాలరామస్వామివారు శ్రీకూర్మం దేవస్థానకార్యకర్తలు, అనేకమంది పురప్రముఖులు విచ్చేసారు. మూడు రోజులుగా ఆశ్రమస్థలంలో గాయత్రీ హోమం అష్టాక్షరీ హోమంతోసహా సుదర్శన నృసింహ గాయత్రీ సహిత శాంతి హోమాలు శ్రీవేదవ్యాస అధ్వర్యంలో అఖండంగా జరిగాయి

శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పసంగిస్తూ శ్రీమన్నారాయణ జియ్యరుస్వామి దేశంలో పలుమూలలా వ్యాపించిన అనేక రెడుగులకు కారణం పలులో కీలం ఆధ్యాత్మిక చింతన కొరవడటమేనన్నారు. ఆధ్వ సందర్భంలో ఆదర్శమైన యువకులను తయారు చేయడానికి విస్తృత దృష్టితో ఆశ్రమంగాను గురుకులంగాను శాంతతో విలసిలే పాంగణంలో ఆదర్శమైన వాతావరణ హాస్టలుతో నిర్మాణానికి "యస్కెఫ్" సంస్థద్వారా శ్రీ పి.వి జి. రాజు ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న పథకం ప్రశంసనీయమైనదని అన్నారు పాచిన ఋషి సాంప్రదాయాలను పునరుద్ధరించి కొనసాగిపరితో ఉన్న భారతీయ విద్య సాంప్రదాయాలను జక్కివించవలేయగల సమర్థతశక్తి శ్రీ వేదవ్యాపయందున్నాయని శ్రీ నారాయణ జియ్యరుతారు, ప్రసంగిస్తూ భారియందు ఉమకు పుత్రవాత్సల్యం గలదన్నారు. శ్రీ వేదవ్యాస తమ ప్రసంగంలో శ్రీమన్నారాయణ జియ్యరుస్వారి ఆశీస్సులతోవారి స్వహస్తాలతో శంకుస్థాపన జరిగిన ఆశ్రమ గురుకులం హాస్టల్ శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయం త్వరలో వృద్ధి పొందగలదని అన్నారు.

దేశంలో ఎటు చూసినా తలఎత్తుతున్న దుష్పరిణామాలకు కారణం వ్యక్తులలోశీలం లోపించడమేనని శ్రీ వేదవ్యాస అంటూ ఆ కారణంగా దేశంలో "జాతీయ విద్యా విధానం" పవేశపెట్టాలనేటాము 1973లో కాకినాడలో జరిగిన యస్కెఫ్ మహాసభలో దేసిన సూచనను పునరుద్ఘాటించారు

దేశంలో అవినీతి అంతగొండినదనం రాజకీయ సంక్షోభం, అవినీతిదాదాపు విద్యలో సమ్మెలు, క్రమశిక్షణలేమి టిచరలో అవినీతి-ఇలా సమస్యలో అన్ని విధాలలోనూ పెరిగిపోతున్న జాతీయసంక్షోభాన్ని చూసూ ఊరుకోవటం దేశ ద్రోహంగా తాము భావిస్తున్నామన్నారు.

"వ్యవస్థలు, రాజ్యం, రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు ఇవి మారినంతమాత్రాన ఈ సమస్య తీరిదు" అంటూ వ్యవస్థలుమారితే అదే వ్యక్తులు మళ్ళీ కొత్త వ్యవస్థలలోనూ తయారవుతారు ముఖాలకు కొత్త రంగులు పూసుకుని, కొత్త నినాదాలతో ఎస్తారు అందుకని మార్పు రావలసింది వ్యక్తులలో గాని, వ్యవస్థలోకాదు అలాగ వ్యక్తిని మార్చటానికి జరిగే ఒకమహత్తర సాంఘిక సాంస్కృతిక విద్యా పయోగమే యస్కెఫ్ స్థాపనలో జన్మించిన స్కూలు" అని శ్రీ వేదవ్యాస అన్నారు

ఈ మారిన విద్యా పయోగాన్ని "గాంధీజీ దక్షిణాఫ్రికాలో జరిపిన సాంఘిక ప్రయోగం వంటిది" అన్నారు.

సభకు యస్కెఫ్ తరపున శ్రీ దాట వీరరాగవరాజు వందనసమర్పణ చేసారు శంకుస్థాపనలోగారు శ్రీలక్ష్మణయతీంద్రులు శ్రీ రామస్వామి ఆదార్యులువారు, శ్రీ వేదవ్యాస తదితరులు శంకుస్థాపన వేదికకు కొబ్బరికాయలు కొట్టి నమస్సులు సమర్పించారు ముందుగా ఆశ్రమ ప్రధాన హోమం, వేదపఠనంతో సభ ప్రారంభం అయింది.

అవసరాల మేరకు కరీంనగర్ జిల్లాకు ఎరువుల కేటాయింపు

జిల్లాపరిషత్తు సమావేశంలో మంత్రి చొక్కారావు హామీ

కరీంనగర్ జనవరి 18

అవసరాలకు సరిపోయే మేరకు కరీంనగర్ జిల్లాకు ఎరువులు కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ రవాణా శాఖల మంత్రి శ్రీ జె చొక్కారావు అన్నారు

ఆయన శుక్రవారం ఇక్కడ జిల్లాపరిషత్తు సమావేశంలో పసంగిస్తూ పైవిషయాన్ని తెలియజేశారు.

అయితే ఈ ఎరువులు సక్రమంగా పంపిణీ అయ్యేటట్టు చూడాలని ఆయన అధికారులను కోరారు

పట్నూరి పథక క్రింద మంజూరు చేసిన నిధులు నిర్మాణ కార్యక్రమాలకు ఉపయోగించని కారణి ఆర్థిక వ్యవహారాలలో శ్రీ మగతిని పురోగతి వృద్ధి పొందడానికి వి టి పి ఉపయోగపడుతుందని శ్రీ చొక్కారావు వివరించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ వి శ్రీనివాసరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

అంతకుముందు సభ్యులు సిరిసిల్ల సమితి అధ్యక్షులు శ్రీ వి వెంకటరెడ్డిని జిల్లా పరిషత్తు ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు

భీమదేవరపల్లి సమితి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ డి వెంకటరావు పరిషత్తు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు

అగిత్యాల నుండి పెద్దపల్లికి, కోరుట్ల నుండి రుద్రంగి ద్వారా వేములవాడకు రోడ్డు నిర్మించడానికి నిధులు కేటాయించిన ప్రతిపాదనలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

కొత్తగూడెం సమీప గ్రామంవద్ద వృద్ధుడి హత్య

కొత్తగూడెం, జనవరి 18 (పి టి ఐ.)

కాపురాయి గ్రామ సమీపంలో గత గురువారంనాడు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక వృద్ధుడిని పొడిచి చంపేశారు

ఈ వృద్ధుడి వయస్సు 70 సంవత్సరాలు.

ఈ హంతకులు వృద్ధుడి హత్య చేసిన సరుకాలు అతని గుర్తెనుగు తగుల్పట్టినట్టు తెలుస్తున్నది

భూమి తగాదా ఈ హత్య కు కారణమనుకొంటున్నారు

ఈ హత్యతో సంబంధం ఉందన్న ఆరోపణపై పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు.

ఆర్.టి.సి. సిబ్బంది సమస్యల పరిష్కారానికి మంత్రి అంజయ్య హామీ

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సూచనపై ఆర్ టి సి. యాజమాన్య ప్రతినిధులు, ఆర్ టి సి సిబ్బంది సంఘం ప్రతినిధుల సంయుక్త సమావేశం ఈనెల 16న కార్మికమంత్రి కార్యాలయంలో జరిగింది

తాత్కాలిక సహాయం చెల్లింపు కార్యాలయ సిబ్బందికి షాపుల చట్టం వర్తింపు, నోటీసు ఇవ్వకుండా ఉద్యోగులను తొలగించడానికి వీలుకలిగిలే నిబంధనలు తొలగింపు ఉద్యోగుల సిబ్బందికి ఆర్. టి. సి ఉద్యోగులివ్వడంలో అధిక ప్రాముఖ్యం ఇవ్వడం వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు

మంత్రి శ్రీ టి. అంజయ్యతో బాటు ఆర్. టి సి యాజమాన్యం పక్షాన చైర్మన్ శ్రీ పి నిర్మింగరావు జనరల్ మేనేజర్ అజిత్‌సింగ్, కార్మిక సంఘం పక్షాన అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్. అజాజ్, శ్రీ హరిహరరావు ప్రధాన కార్యదర్శి ఆర్. పి. రంగారావు, కార్యదర్శులు శ్రీ వై. వి రావు, శ్రీ అబ్దుల్ జోసెఫ్ లేబర్ కమిషనర్ శ్రీ వి ఎస్ జాగర్, జయింట్ కమిషనర్ శ్రీ కె పి కృష్ణన్ పాల్గొన్నారు

ఈ సమావేశంలో చర్చించిన వివరాలన్నీ పరిశీలించి త్వరలో తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీ టి అంజయ్య చెప్పారు

డాకూరు గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి

మెదక్, జనవరి 18

డాకూరు గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఈ గ్రామ సర్పంచు శ్రీ పి మాణిక్యరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీ ఎస్ వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

మెదక్ జిల్లా అందోల్ తాలూకాలో ఈ గ్రామం ఉన్నది

ఈ గ్రామానికి ప్రభుత్వం "బస్సు లిచ్చి"ను అయితే ఇచ్చింది కాని, కనీస సౌకర్యాలను కల్పించలేదు అని వీరు పత్రికలలో పేర్కొన్నారు

ఇంతకు ఆ పత్రికలలో ఈ క్రింది విధంగా ఉంది:

తొగిపేటను ది హైదరాబాద్‌కు రోడ్డు వేశారు ఈ రోడు మార్గంలోనే మా ఊరు ఉంది ఈరోడు వేసి దాదా రోజులైనా ఇంతవరకు బస్సు నడవడంలేదు. దివిపల్ల మా ఊరికి రాళ్ల ఎక్కడికి వెళ్ళాలన్నా ఇబ్బంది పడుతున్నారు గ్రామంలో 12 వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటుకు దరఖాస్తు చేసి ఇంతవరకు దీపాలను ఏర్పాటు చేయలేదు గ్రామానికి ఇసుక్క బియ్యం రక్షిత ఇతర ఆహార ధాన్యాల కోటా గ్రామ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు

గినీ అధ్యక్షునకు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లి, జనవరి 18

గినీ అధ్యక్షులు శ్రీ సెకోతోరేకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ క్రింది అభినందన సందేశం పంపారు

"గినీ అధ్యక్షులుగా మీరు తిరిగి ఎన్నిక అయిన సందర్భంగా మీకు నా హృదయపూర్వక అభినందనలు, గురు తరమైన బాధ్యతలు నిర్వహించడానికి మీకు విజయం చేకూరాలని మా ఆకాంక్ష."

హెచ్చువడుల సమరానికి నియమాల సడలింపు

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ప్రకటన

మహబూబ్‌నగర్, జనవరి 18

ఎరువులకోసం గ్రామసాయి కమిటీ నుండి పంచాయితీ సమితి స్థాయివరకు అవలంబించవలసిన సిఫార్సు పద్ధతికోసం పట్టుదల చూపకుండా ఈ సంవత్సరం ఎంత రైతులకు వేరుగా ఎరువుల సరఫరా జరుగుతుందో ఆ మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు

బాబీపట్ట అవసరాలను దృష్టిలో పెట్టుకొని మా మూడు నిర్వహణలనుండి మినహాయింపు ఇచ్చామనీ ఎరువులకు అల్పాలు కూడా సమృద్ధిగా వున్నాయనీ జిల్లా కలెక్టర్ శ్రీ కాశీ పాండ్యన్ గురువారం నాడు పత్రికా విలేకరులతో గోష్ఠిలో చెప్పారు

అధికారులు స్వయంగా వెళ్ళి భూమి కమతాలు చేయవలసిన అవసరం కూడా లేదనీ తాము ఇంత భూమి కాస్తు చేస్తున్నామని రైతు చెబితే చాలనీ ఈ అధికారం ఎరువులివ్వాలని అధికారులను ఆదేశించామని ఆయన చెప్పారు

కాబీపట్టకు సకాలంలో ఎరువుల అందివ్వడానికి నియమాలు సడలించామని అయన చెప్పారు. దీనివల్ల చిన్న రైతులు ఎక్కువ సౌకర్యం అవుతుందనీ చిన్న రైతుల సౌకర్యాలు తాలూకా మూడుస్థాయిలగా పంపిణీకేంద్రాలు ప్రారంభిస్తున్నామనీ ఆయన చెప్పారు.

లకిడీకాపూల్ వద్ద మదురా బ్యాంక్ శాఖకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 18

నగరంలో ప్రధానమైన లకిడీకాపూల్ వద్ద ప్రారంభిస్తున్న మదురాబ్యాంకు శాఖను జస్టిస్ జలా కొండయ్య నేడు వారంలో ప్రారంభం చేశారు

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ ఎన్ తాతారావు అధ్యక్షత వహించారు

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు

రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అనిస్ పాషా, పలువురు శాసన సభ్యులు స్థానిక వాణిజ్య ప్రముఖులు ఈ సభకు విచ్చేశారు

బ్యాంకు చైర్మన్ శ్రీ ఎల్. కృష్ణన్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం తొమ్మిది కోట్ల డిపాజిట్లతో ప్రారంభించిన తమ బ్యాంక్ ప్రస్తుతం 144 శాఖలు నిర్వహిస్తూ 42 కోట్ల డిపాజిట్లు కలిగివుందని చెప్పారు.

బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ కె ఆర్ అరుణాచలం వందన సమర్పణ చేశారు.

మహబూబ్ నగర్ జిల్లాలో 1500 టన్నుల మేరకు లెవీ ధాన్యం సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జనవరి 18

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంతవరకు 1500 టన్నుల మేరకు లెవీ ధాన్యాన్ని సేకరించారు

జిలా కలెక్టర్ శ్రీ ఎస్ కాశీపాండ్యన్ ఇటీవల ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాటాడుతూ ఈ విషయం చెప్పారు.

జిల్లాలో చౌక దుకాణాల నిర్వహణను గురించి పసానిస్తూ అహారధాన్యాలు సక్రమంగా పంపిణీకావడానికి త్వరలో జిలా స్థాయి, తాలూకా స్థాయి మున్సిపాలిటీ స్థాయిల్లో సంప్రదింపులను నియమిస్తారని తెలియజేశారు

మహబూబ్‌నగర్‌లో వినియోగదారుల సొసైటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ అనుమతి లభించిందని ఆయన చెప్పారు

జిలాలో అవసరాలకు సరిపోయే ఎరువులు విల్వ ఉన్నాయనీ ఈనెలాఖరువరకు రైతులకు వీటిని పంపిణీచేస్తారని శ్రీ కాశీ పాండ్యన్ అన్నారు.

గద్వాల్ తాలూకా నుండి కర్ణాటకకు దొంగతనంగా బియ్యం రవాణా చేసున్న వాలగు వారీలను ఇటీవల పట్టుకొన్నారనీ వాటిలోఉన్న 50వేల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు.

సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు రాషిదోవ్ విజయవాడవచ్చేసూచన

మాస్కో, జనవరి 18 (పి టి ఐ)

విజయవాడలో జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభకు వచ్చే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గానికి పార్టీ పాలిట్ బ్యూరో ప్రత్యామ్నాయ సభ్యుడు కజ్బెకిసాన్ రాష్ట్ర ప్రథమ కార్యదర్శి పరాప్ రాషదోవ్ నాయకత్వం వహిస్తారు

ఇంతకుముందు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు సోవియట్ పార్టీ ప్రతినిధి వరాల నాయకులుగా వచ్చినవారి పేర్లు. అర్విద్ పెల్షె, కోస్ పొనమరేవ్, ద పొనమరేవ్, దీన్‌మహమ్మద్ కుసయేవ్, మైకేల్ సుస్లోవ్.

21 నుండి తిరుపతిలో హిందూధర్మసమ్మేళనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తిరుపతి, జనవరి 18

ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్తు ఏర్పాటు చేసిన "హిందూ ధర్మ సమ్మేళనం ఈ నెల 21, 22 23 తేదీలలో తిరుపతి విద్యారణ్యనగర్‌లో జరుగుతుంది.

పేజావర్ పీఠాధిపతి జగద్గురు మధ్వాచార్య విశ్వేశ తీర్థస్వామి సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు

హిందూ ధర్మానికి చెందిన వివిధ పంథాల జగద్గురువులు, పీఠాధిపతులు సన్యాసులు, విద్వాంసులు ధర్మప్రచారకులు సమ్మేళనంలో పాల్గొంటారు

యువకులు, మహిళలు, పండితులు రైతులు అధ్యాపకుల కోసం ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు

తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ సి అన్నారావు (ఆహ్వాన సంఘం అధ్యక్షులు) ఒక పత్రికా చేసారు హిందూ సమాజం దుర్భరమైన సాంఘిక సమస్యలకు సమ్మేళనం పరిష్కారాలు అలోచించగలదన్నారు

కొత్తగూడెంలో యువజన కాంగ్రెస్ నాయకులపై దాడి

కొత్తగూడెం జనవరి 18 (పి టి ఐ)

గురువారం నాడు రాత్రి ఎవరో అజ్ఞాత వ్యక్తులు జరిపిన దాడిలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ హెచ్ వి రామమూర్తి శ్రీ జి. రాజదాసు తీవ్రంగా గాయపడారు

శ్రీ రామమూర్తి తలపై సైకిల్ చెయినతోనూ ఇనుప కడ్డీతోను బలంగా కొట్టారు శ్రీ రాజదాసు రెండు చేతులు విరిగి పోయాయి ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు.

దాడిచేసిన వారు కమ్యూనిస్టు కార్యకర్తలని శాసన సభ్యుడు శ్రీ వెంకటయ్య ఒక పత్రికలతో ఆరోపించారు

గుప్తధనం నిరోధక కృషిలో సహకారం

చార్టర్డ్ అకౌంటెంట్లకు కేంద్ర మంత్రి ముఖర్జీ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 18

దేశంలో అభివృద్ధి కృషికి విఘాతం కలిగి దేశ గుప్తధనం పెరగడానికి వ్యతిరేకంగా పన్నుల పాలనాన్ని సక్రమీకరించడంలో తోడ్పడాలని చార్టర్ అకౌంటెంట్లకు ఆదాయ-వ్యయం విషయాల కేంద్ర సహాయ మంత్రి శ్రీ పణబ్ ముఖర్జీ నేడు విజ్ఞప్తి చేశారు

చార్టర్ అకౌంటెంట్ అఖిలభారత సంస్థ హైదరాబాద్ శాఖ సమావేశంలో శ

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం

పరిపీడం బుద్ధ హెర్నియా మూత్ర వ్యాధులు మొదలైన ప్రయోగము వలన అంగంచిన్నదగుట అవసరి కాలమందు అసంతృప్తి, క్షీణనష్టము నంపుసకత్వము కుష్ఠు, తొలి, చర్మ వ్యాధులు అపరేషన్ లేకుండా నయము నేయబడును చిండి

శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ దేవర మూర్యాడిగుడి వద్ద

ఫోన్: నెం. 1 శివాలి

బ్రాంచి 9 డి శాంతీస్ట్రీటు, మద్రాసు-1

(SUVRNA)

పౌడర్

రంటి పిల్లలకు దగ్గు, మలబద్ధకము, ఆజీర్ణము, జలుబు, కడుపునొప్పి, ఉల్బణము వంటి బాధలను నివారించుటకు సరియైన మందు. అన్నిచోట్ల దొరుకును. ధర 0-45 పైసలు.

(PRAVIN INDIA)

JUPITER

ROLLING SHUTTERS

Approved With M.E.S. & C.P.W.D.

1-7-378, BAKARAM

HYDERABAD. Ph: 62316

Manufacturers of Rolling Shutters, Rolling Grills, Collapsible Gates, Steel Windows, Tubular Trusses & Steel Structures etc

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

చిట్ టెండరు ప్రకటన

నెం 15/ఎస్. ఇ/డి బి/74-75 కు సవరణ

పై టెండరు ప్రకటనలో బట్టము నెం 5 కు దిగువ సవరణ చేయబడినది

టెండరు షెడ్యూలు సరఫరాకై దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేది	24-1-75
టెండరు షెడ్యూళ్ళు ఏ ఏ తేదీల మధ్య అమ్మబడానికి లభించేది	27-1-75 నుండి 28-1-75
టెండరు షెడ్యూళ్ళు స్వీకరించే తేది	30-1-75

సం/- బి. వెంకటరత్నం

సూపరింటెండింగ్ ఇంజనీరు ఎం. సి. హెచ్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము

డివిజన్ నెం. III, స్పెషల్ వర్కిల్, ఫ్లడ్స్ ఎం సి హెచ్, సర్దార్ మహల్, బార్మిలార్ దగ్గర, హైదరాబాద్.

షార్ట్ చిట్ టెండరు ప్రకటన

నెం. 1/డి బి/డి III/ఎ సి ఎఫ్/ఎం సి హెచ్/75-2110

తేది 15-1-1975

క్ర. సం.	పని పేరు	టెండరుదారుకు మొదట అరిదు	దరావతు సొమ్ము	పూర్తిచేయు టకుగడువు
1.	HUDCO స్కీమ్ - సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్-ఇరిబాగ్ మరియు నాంపల్లి హోడ్ రోడను కలపుతూ ఉద్దేశింపబడిన రోడ్డు లెవల్ పనులు గల 6 నెం. మాన్ హోల్స్ 5'-6" × 5'-6" పెంచుటకు.	రు 5.15	350.00	15 రోజులు

గమనిక:- 1. సీలు చేయబడిన టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్ నెం. III, స్పెషల్ సర్కిల్ వర్క్స్, ఎం సి హెచ్, హైదరాబాద్ వారికి 24-1-1975 తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరింపబడును. మరియు అదేరోజున 4.30 గంటలకు (బి. ఎన్. టి) తెరువబడును. టెండరర్లు ప్రతినిధులు హాజరగుటకు అనుమతి నీయబడినది.

2. పేర్కొన్నట్టి టెండరు డాక్యుమెంటు అరిదును ఎంసిహెచ్ లైబ్రరీలో స్పెషల్ ఆఫీసర్, ఎంసిహెచ్ శాఖకు హెడ్ఆఫ్ III-8 కు చెల్లించి సదరుచలానను టెండరు డాక్యుమెంట్లకై పంపే దరఖాస్తు వెంట జతపర్చాలి.

3. ప్లానులు మరియు స్పెసిఫికేషన్లతో టెండరు డాక్యుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజన్ నెం. III స్పెషల్ సర్కిల్ వర్క్స్, ఎంసిహెచ్, సర్దార్ మహల్, బార్మిలార్ దగ్గర, హైదరాబాదు, ఆం. ప్ర. కార్యాలయమునుండి 22-1-1975 తేదీనుండి పనివేళల్లో పొందవచ్చును

4 ఏది కారణం చూపకుండా పాక్షికంగా లేదా పూర్తిగా లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకు టెండరునంగీకరించే అధికారికి హక్కుగలదు.

5. ఎట్టి పరిస్థితులలోనూ టెండరు డాక్యుమెంట్ల అరిదు వాపసుచేయబడదు

6. పై టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్ నెం III, స్పెషల్ సర్కిల్ వర్క్స్ ఎంసిహెచ్‌కు 21-1-1975 తేదీలోగా చేరునట్లు పంపాలి మరియు ఆతేదీకి తదుపరి వచ్చినవి సాధారణంగా పరిశీలింపబడవు.

7. అన్ని కగల టెండర్లు దరావతు పై టెండరు ప్రకటనలో తెల్పినట్లుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు సిటీ బ్రాంచి, పత్తర్‌గట్టిలో హెడ్ ఆఫ్ ఎకౌంట్ "బి" డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ (I) సర్వీసెస్ డిపాజిట్పై స్పెషల్ ఆఫీసర్, ఎంసిహెచ్ పేరిట ఎంసిహెచ్ శాఖకు అమలియాలి.

పి. వెంకటేశ్వరరావు,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,

డివిజన్ నెం. III (ఫర్) ఎం.సి.హెచ్.

జిల్లాపరిషద్, హైదరాబాదు

టెండరు ప్రకటన

హైదరాబాదు జిల్లాలోగల జిల్లాపరిషద్ పాఠశాలలకు రు 1,00,000-/ (ఒక లక్ష రూపాయల) విలువగల సెన్సు పరికరాలను సరఫరా చేయుటకు 31-1-1976 వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలోగాని లేదా అంతకు ముందుగాని టెండరు దిగువ పేర్కొనిన పరికరం చేసిన వారి పేరిట సీలు చేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి

టెండరు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు దిగువ పేర్కొనిన వారిచే లేదా వారిచే ఆమోదింపబడిన ఇతరి అధికారి చేతనైనా తెరువబడును సెన్సు పరికరాలు మరియు ఒప్పంద పత్రాలను తెలిపున్న జాబితాలో టెండరు ఫారాలను జిల్లా పరిషద్ కార్యాలయం నుండి స్వయంగా టెండరు ఫారం అరీదుకు రు 5/- లు చెల్లించి 27-1-1976 నుండి 30-1-1976 తేదీవరకు కార్యాలయపు వేళల్లో పొందవచ్చును

సెక్రటరీ

జిల్లాపరిషద్, హైదరాబాదు

ఐక్యసంఘటన బదులు ప్రతిపక్షాల విలీనీకరణ: చరణ్ సింగ్ సూచన

పాట్నా, జనవరి 18 (పి.టి.ఐ)

ఎన్నికలలో సీట్ల సర్దుబాటు, ఐక్య సంఘటనల ఏర్పాటుకు బదు ప్రతిపక్షాలు తమ తమ పత్యేక అస్తిత్వాలను వదలుకొని విలీనమై ఒకే పార్టీగా ఏర్పడడం మంచిదని భారతీయ లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు

కాంగ్రెసును అధికారంనుండి తొలగించడానికి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ఇది ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

తన అభిప్రాయంలో ప్రేదశికాన్ని నిరుద్యోగాన్ని, అవినీతినీ, పరిపాలనలో అసమర్థతను తొలగించడం కే ప్రధాన లక్ష్యమని చెబుతూ తమ పార్టీ ఈ లక్ష్యాన్ని పూర్తిగా బలపరచగలదని ఆయన ప్రకటించారు.

ఈ ప్రయత్నం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ గలదని పాసిస్టు శక్తుల విజృంభణను అరికట్ట గలదని ఆయన ప్రకటించారు.

చిన భీమనపల్లి రిజర్వాయర్‌కు శంకుస్థాపన

రాజమండ్రి జనవరి 18 (పి.టి.ఐ)

తూర్పుగోదావరి జిల్లాలోని రామచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో చిన భీమనపల్లి రిజర్వాయరు పథకానికి రాష్ట్ర చిన్న తరహా నీటి పారుదల శాఖమంత్రి శ్రీ జనం వెంకటరెడ్డి చిన్న శంకుస్థాపన చేశారు.

విధానపరిషత్ సభ్యుడు, జలశాఖ గెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రేమెల్లతిరుపతిరావు సభకు అధ్యక్షత వహించారు.

ధవళేశ్వరం సర్కిల్ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ ఎమ్, హన్మంతరెడ్డి సభలో మాట్లాడుతూ, ఈ పథకం నిర్మాణానికి రెండు లక్షల 7 వేల రూపాయలు అర్హమైనదని అంతకూ చేయడం జరిగిందనీ, ఈ పథకం పూర్తయితే వంద ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుందని తెలియ జేశారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై పట్నాలకు సరఫరా కేంద్ర జిల్లాకు కేటాయించిన నిధులతో ప్రత్యేకంగా చేపడుతున్న పథకం ఇదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని చిన్నతరహా నీటి పారుదల పథకాలన్నిటికీ తగిన ప్రాధాన్యత నిచ్చి నీటి నిల్వాలను వచ్చే మూడేళ్ళలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని శ్రీ వెంకటరెడ్డి తమ ప్రసంగంలో అన్నారు.

నిజామాబాద్ మెడికల్ అసోసియేషన్ సభ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జనవరి 18

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నిజామాబాదు శాఖ ఆధ్వర్యాన క్లినికల్ మీటింగు డాక్టర్ హరిశ్చంద్రలన్నా అధ్యక్షత తన యిటీవల పోదంపాడు లెప్రసీహాస్టల్‌లో జరిగింది.

డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ హన్మంతరావు డాక్టర్ శ్రీ రామరాజు ఉపన్యసించారు. గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆర్. నాగభూషణం వందన సమర్పణచేశారు.

KOHINOOR TILES

opp. ZAMARRUD MAHAL abid road, hyderabad

ph. 37775, tel. 45800

నూతన జీవితం: నూతన బలం



పీరు బలహీనతను తట్టిలేపే 26 సంవత్సరాల అనుభవం గల డాక్టర్ లాల్ గవర్నమెంట్ రజిస్టర్డును స్వయంగా సంప్రదించండి. పీరుఅన్ని వ్యాధులనుండి మిమ్మల్ని విముక్తుల చేస్తారు. మందులతోనే కాకుండా ఎలక్ట్రిక్ మెషినరీ చికిత్స చేయగలరు. వేళలు:- ఉదయం 9-00 నుండి రాత్రి 9-00 గంటల వరకు ఆది వారంకూడా తెరచి ఉండును.

లాల్ డిస్పెన్సరీ

టూరిస్టు హోటల్ పక్కనవంతెన క్రింద, కాచిగూడ, హైదరాబాద్-27.

(Khan & Sons)

నటరాజ విగ్రహం కేసులో ఇండియా అఫిడవిట్ దాఖలు

లండన్ జనవరి 18 (పి.టి.ఐ)

లండన్‌లోని ఒక బ్యాంకులో భద్రపరిచిన నటరాజ కంచు విగ్రహం భారతదేశానికి చెందినదంటూ భారత ప్రభుత్వం తరఫున సిన్హ ఇక్కడి ఒక అఫిడవిట్‌ను దాఖలు చేసారు

పరదేశ కళాజాలకు చెందిన ఈ విగ్రహాన్ని చాలా సంవత్సరాల క్రితం భారతదేశంలోని శివపురం దేవాలయం నుండి తస్కరించి అమెరికాకు పంపుతుండగా పట్టుకున్నారు. ఈ విగ్రహాన్ని అమెరికాలోని నార్టన్ సైమన్ ఫౌండేషన్‌వారు పది లక్షల డాలర్లకు కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నారు.

ఈ విగ్రహం భారతదేశానికి చెందినదనడానికి అఫిడవిట్‌లో తగిన సాక్ష్యాధారాలను చూపించారు చోరీ అయిన సొత్తును తిరిగి ఇవ్వమని అడిగడానికి సమయం మించిపోయినదని ఎవరైనా అంటే ఆ భారాన్ని అందించడానికై హిందూదేశంలో విగ్రహాన్ని పనువుగా పంగజీవరని, దానికి వ్యక్తిత్వంఉంటుందని అఫిడవిట్‌లో వివరించారు.

వచ్చే 31వ తేదీవరకల్లా నార్టన్ సైమన్ ఫౌండేషన్ కోర్టులో ఈ అఫిడవిట్‌కు జవాబు ఇవ్వవలసి ఉంది.

పికెట్ హరిజన సేవాసంఘం

సికింద్రాబాదు, జనవరి 18

పికెట్ హరిజన సేవాసంఘం కార్యవర్గ సభ్యుల పేర్లు

కె. డి. దుర్గాస్వామి అధ్యక్షులు, పి. ఎన్. నరసింహ కార్యదర్శి, ఎన్. ఎన్. మునిరాజులు కోశాధికారి, ఎం. వి. వీరంరావు, ఎన్. డి. గణేశ్, జి. విశ్వనాథం, జి. జి. కుమేలుడు, ఇ. ఏ. లింగస్వామి,

ఎల్.ఎన్. గుప్త మరణం పట్ల శిశు సంక్షేమ మండలి సంతాపం

హైదరాబాద్, జనవరి 18

ఎల్. ఎన్. గుప్త మరణంపట్ల ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ మండలి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది

ఈ మండలి జీవితంసమావేశమై ఆమోదించిన సంతాప తీర్మానంలో "స్వర్గీయ ఎల్. ఎన్. గుప్త ఈ మండలి వ్యవస్థాపక సభ్యులుగా దీనికెంతో సేవచేశారు పటన్ చెరువులో శిశుసంక్షేమ ప్రాజెక్టు స్థాపనకు విశాలపట్టణంలో వికలాంగుల పునరావాసానికై రాష్ట్రీయ దాదా పునరావాస కేంద్రం స్థాపనకు ఆయన ఎంతో కృషి చేశారు" అని పేర్కొన్నది.

విప్లవ రచయితలపై లాఠీచార్జీ: న్యాయవిచారణ జరిపించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18

తమందరినికూడా ఒకే జైలులో ఉంచాలని కోరుతూ విరసం క్రిష్ణాలో నిరాహారదీక్ష సహా పలు విప్లవ రచయితలపై లాఠీచార్జీని విరసం రాష్ట్ర సహ సభ్యులు సోవియట్ భారతీయ కమిటీ సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు

లాఠీచార్జీ సంగతిపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన కోరారు.

శ్రీ రెడ్డి తన ప్రకటనలో ఈ క్రింది విధంగా అన్నారు.

చెంచారణ లో ఉన్న విప్లవ రచయితలలో కొంత మందిని హైదరాబాద్‌లోని సెంట్రల్ జైలులో మరికొంతమంది నిమ్మపల్లి రాజాన్ జైలులో ఉంచారు.

విప్లవ రచయితలందరినీ ఒకే చోట ఉంచాలని కోరుతూ శ్రీయుతులు సాంబశివ రెడ్డి, పరపయ్య, నారాయణ వెంకటేశ్వర్ గత నెల 28 నుండి హైదరాబాద్ సెంట్రల్ జైలులో నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. మువీరాబాద్ జైలులో శ్రీయుతులు సుబ్బారెడ్డి, శర్మ, వెంకటయ్య, మల్లయ్య ఈనెల 4 నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు వారిపై లాఠీచార్జీచేసి చీకటిగదిలో పడవేసారు ఈచర్యకు నిరసనగా శ్రీయుతులు వరవరరావు, మధుసూదనరావు, రోశయ్య, కోదీశ్వర్ ఈనెల 9 నుండి వంతులవారీ నిరాహార దీక్ష చేస్తున్నారు.

వీరందరినికూడా ఒకే జైలుకు మార్చాలని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అనారోగ్యంవల్ల బ్రెజ్నేవ్ సెలవుతీసుకున్నట్టు వెల్లడి

మాస్కో, జనవరి 18 (పి.టి.ఐ)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ అనారోగ్యం మూలంగా సెలవు తీసుకున్నట్లు అధికార్వర్గాల ద్వారా తెలిసింది.

కొన్ని సంవత్సరాలు పని భారం విపరీతంగా పెరిగిపోవడంవల్ల కలిగిన బడలిక వయోభారం, అనారోగ్యం వీటన్నిటికి తోడుగా వారంరోజుల క్రితం మాతృ వియోగం సంభవించడంతో ఆయన సెలవు తీసుకున్నారు.

బ్రెజ్నేవ్‌కు నెలరోజుల్లో కిరమే 68ఏళ్ళు నిండినవి. 1964 అక్టోబర్‌లో ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆయన ఇటీవలి కాలంలో ప్రపంచ శాంతి కోసం సోవియట్ రష్యా జరిపిన కృషికి నాయకత్వం వహించి సత్యార్థి వర్గంతో రాజీకి అనుకూల పరిస్థితినికల్పించి ప్రపంచంలో సంబంధాలను మెరుగు పర్చడంలో కృతకృత్యులయ్యారు.

ఆయన ఏ వ్యాధితో బాధపడుతున్నది ఏ పత్రికలో ప్రకటించలేదు అయితే ఇక్కడికి సమీపంలోనే ఏదో ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇక్కడ వాయకులకు అవసరమైనప్పుడు సలహా సంప్రదింపులకు అందుబాటులో ఉన్నారన్న విషయం సువిదితం

ఈక్రిస్టు ప్రయాణంహఠాత్తుగా వాయిదా వేసుకోవడంవల్ల ఆస్ట్రేలియా ప్రధాని జపాన్ ప్రధాని వచ్చినప్పుడు వారుఅశ్చర్యపడినప్పటికీ కూడా వారి ని కలుసుకోకుండా ఉండడంవల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి విదేశాలలో దౌత్యవర్గాలకు సందేహం ఉత్పన్నమయినాయి

ఈక్రిస్టు ప్రయాణం రద్దు కావడానికి బలవత్తరమైన రాజకీయ కారణాలు కూడా ఉన్నాయి: పరిస్థితులు ఇలా వుండగా సోవియట్ అమెరికన్ వాణిజ్య ఒప్పందం కూడా రద్దు కావడంతో సోవియటు రష్యా విధానాలలో మార్పు సంభవించినదన్న అభిప్రాయం పశ్చిమదేశాల దౌత్యవర్గాలకు కలగడానికి ఆస్కారం కలిగింది

ఇక్కడ మాస్కో లో అభిజ్ఞవర్గాలవారు ఈ వాదనను ఖండించారు. సమాన పాయాలో వుండవలసిన వాణిజ్య ఒప్పందానికి అమెరికా వరతులు పెట్టడం, దాని లోనూ యూదుల వలసతో ముడిపెట్టడం పట్ల సోవియటురష్యా తన అభిప్రాయాన్ని ఆనాడే బ్లాడివోస్టాక్ కిరాగ్ర సమావేశానికి వెలలోబలుముందే ఒక లేఖ ద్వారా తెలియజేసిందని. ఇటువంటి అభ్యంతరకరమయిన భాషలతో వాణిజ్య బిల్లును అమెరికన్ కాంగ్రెస్ ఆమోదిస్తున్న తరుణంలో సోవియటు యూనియన్ తాను లోగడ వ్రాసిన లేఖను తనంతట తానుగా వెల్లడి చేసినదని ఈ వర్గాలవారు చెప్పారు.

బ్రెజ్నేవ్ లేకపోవడంవల్ల అధికారం కోసం తగవులాట ప్రారంభమవుతుందన్న వాదనను ఈ వర్గాలు ఖండిస్తూ బ్రెజ్నేవ్ విధానాలనే పేరుతో వ్యవహారంలో ఉన్న విధానాలన్నీ పార్టీ కేంద్ర కమిటీ, పోలిట్ బ్యూరో ఏకగ్రీవంగా ఆమోదించిన విధానాలేనని బ్రెజ్నేవ్ పక్షి కార్యాచరణ పద్ధతినే అవలంబిస్తూ వచ్చారని ఈవర్గాలవారు వివరించారు.

ఫిబ్రవరి 8న నగరంలో అరసం సభలు

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం త్రిదశాబ్ద మహోత్సవాలు వచ్చేనెల 8, 9 తేదీలలో ఇక్కడ ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జరుగుతాయి.

ఈ సందర్భంలో సభ్యులు రచించిన కవితలతో "అగ్గి చిగురు" అనే సంకలనాన్ని ప్రచురిస్తారు. మహోత్సవాల సందర్భంలో ఒక సావనీర్‌నుకూడా ప్రచురించాలని సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

మహోత్సవాలలో నాటికలు సాహిత్య విమర్శలపై వ్యాసపఠనం తర్వాత ఉంటుంది ప్రముఖ సాహితీ వేత్తలకూ, కవులకూ, రచయితలకూ ఆహ్వానింపాలని తీర్మానించింది. ఇతర రాష్ట్రాలలోని అభ్యుదయ సాహిత్యోద్యమ నాయకులు ఈసభల్లో పాల్గొంటారు.

లేబర్ ఫోరం ఆధ్వర్యాన వచ్చేనెల నగరంలో చర్చాగోష్ఠి

హైదరాబాద్ జనవరి 18 (పి.టి.ఐ)

"పారిశ్రామిక రంగంలో సంబంధాల మెరుగుదల" అనే అంశంపై హైదరాబాద్‌లోని లేబర్ ఫోరంవారు వచ్చేనెల ఇక్కడొక చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ రోటరీక్లబ్ సహకారంతో ఈ చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

జంటనగరాలలో సిబ్బంది - యాజమాన్యం మధ్య సత్ సంబంధాల కోసం కృషి చేసిన యాజమాన్యానికి ఒకటి, కార్మిక సంఘానికి మరొకటి-మొత్తం రెండు ట్రోఫీలను ఈ సందర్భంగా బహూకరిస్తారు.

పారిశ్రామిక రంగంలో సత్సంబంధాల సాధనలో యజమానులు-కార్మికులు-ప్రభుత్వాధికారులు పాత్ర అనే అంశంపై సభ్యులు ప్రసంగిస్తారు.

35 సం. అనుభవం

పరి బీజము బుద్ధలు బీజకులు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

రాయల్ క్లినిక్ అనుపత్రి

గౌలిగూడ నియ బస్ డిపో ఎదురు. రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆఫీసు ఫోన్: 42870 ఇంటి ఫోన్: 39544

ఉషా

ఉచిత సర్వీస్ వారము

తే. 18-1-75 నుండి

వరంగల్ లో

మీ దగ్గర ఉషా డీలర్లు కలుసుకోండి.

SHRIRAM

ప్రగల్భమైన వాగ్దానం లేదు

ఆడంబరమైన ప్యాకింగ్ లేదు...

విదేశ వాసనలు లేవు...

గుండెలదిరే ధర లేదు...

అయినా మంచి స్నానం సబ్బులో ఉండాల్సినదంతా ఉంది!

వస్తోంది టాటావారి క్రొత్త జన్‌తాతా

స్నానం సబ్బు

ప్యాక్ అయినప్పుడు- బరువు 100 గ్రాం.లు టి.ఎఫ్.ఎం. 65% కనీసం.

భారత దేశమంతటా ఒకే ధర 95 పైసలు

విక్రయపన్ను మరియు స్థానిక పన్నులు అదనం

ప్రియమైన కొనుగోలుదారూ, ధరలు నిర్దాక్షిణ్యంగా పెరిగిపోతున్న తరుణంలో, టాటావారు మీకు మరొక సారి ఆనందదాయకమైన మార్పు తెస్తున్నారు-ఒక స్నానం సబ్బు, ఆదాచేయుటలో మీకు సహాయకారి!

క్రొత్త జన్‌తాతా స్నానం సబ్బు నిజంగా మీ డబ్బుకు అత్యుత్తమమైన విలువ. నాణ్యత, బరువు మరియు నాణ్యత బాహకపు మాటలు కావు- అన్నీ తాని అట్టపై ముద్రించ బడినవి.

వంటకాల నూనెలు వాడలేదు... విదేశ ద్రవ్యపు కర్చు ఏమీ లేనట్లే

క్రొత్త జన్‌తాతా స్నానం సబ్బు టాటావారి జనతా సబ్బు.

A TATA DEAL

ఈవారం గ్రహబలం

(శివ పేజీ తరువాయి)

పెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు అయితే మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేసున్న ప్రయత్నాలు ఏ కొంతయినా అనుకూల ఫలితాలనీయగల వీలున్నది. వృత్తి వ్యాపారాలు క్రమక్రమాభివృద్ధిని పొందిన గల్గుతాయి ఆర్థిక పరిస్థితి స్వీ సాధారణ గా మీకు తృప్తినీయ గలదిగానే ఉంటుంది కుటుంబ వారిలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంవల్ల మీరు కొంత ఆందోళన చెందే సూచనలున్నాయి

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ నవంబరి 15డిసెంబర్ 14మధ్య పుట్టినవారికి ఈవారం మీకు చాలారీతులుగా పోర్చాలాన్ని అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు మీ కృషికి తగిన సత్ఫలితాలు లభిస్తూ ఉండడంవల్ల తాత్కాలికంగా కలిగే యిబ్బందులను సైతం తట్టుకొనగల మనస్థయిర్యం ఏర్పడుతుంది ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలియగల వీలున్నది. వృత్తులు వ్యాపారాలు అభివృద్ధిని పొందిస్తాయి ప్రయాణాలు లాభిస్తాయి ఈ వారమంతా మీకేగ ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది ఖర్చులు హెచ్చుగా ఉన్నా వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పవచ్చు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 డిసెంబరు 15జనవరి13మధ్య పుట్టినవారికి,

పతిపనికి ఆదిలోనే హంసపాదా అని మీరు నిరుత్సాహపడరాదు మీ ఆత్మస్థైర్యాన్ని పరీక్షచేయడానికే అన్నట్లుగా అటి పరిస్థితులు ఎదులౌతూ ఉండవచ్చు కాసిక్షణ కాలపు వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా నెరవేరుతాయి సాహిత్య కళా రంగాలలో మీ పతికు రాజీంపు ఏర్పడుతుంది. కొత్తవారితో పరిచయాలు, నూతన ఆదాయమార్గాలను కల్పిస్తాయి ఈ వారంలో డబ్బుయిబ్బంది ఉండదనే చెప్పవచ్చు. ఎంత హెచ్చుగా ఖర్చులున్నా అందుకుమించిన మొత్తాలు మీకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూనే ఉండడం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2 3,4 శ్రవణం, దనిష్ఠ 1,2 జనవరి 14 డిసెంబరి 14 మధ్య పుట్టినవారికి)

మీ స్వప్రయత్నం కన్నా దైవయోగానికే ఎక్కువ బలం చేకూరుతుంది స్వాభిమానాన్ని తగ్గించుకొని పరిస్థితులకు అనుగుణంగా మెలగడం నేర్చుకున్నట్లయితే మీకు మనశ్శాంతికి, ఆనందోత్సాహాలకు భంగంకలుగదు. ఏ విషయంలోనూ పట్టుదలలు పనికిరావు ఆహార విహార విషయాలలో ఏమాత్రం అశ్రద్ధ మంచిది కాదు ని దలోపంవల్ల అరోగ్యంలో కొద్ది లోపం కలిగే సూచనలున్నాయి ఆర్థిక పరిస్థితి మీకు తృప్తి చేకూర్చగలదిగానే ఉంటుంది ఖర్చులు బాలా హెచ్చుగానే ఉన్నా మీ అవసరమైన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతూ ఎటి యిబ్బు దికి అవకాశం లేకుండా చేయగల్గుతుంది

కుంభం

(ధనిష్ఠ 3 4 శతభిష, పూర్వాభాద 1 2 3 డిసెంబరు 15 మార్చి 14మధ్య పుట్టినవారికి)

పోయిన వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం కగలుతాయనే చెప్పవచ్చు మిగతా దినాలు మాత్రం మీకు తగ అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయకపోవు పయాణాలు ఈవారంలో అంతగా పయోజనకరం కాకపోవనే చెప్పాల్సిన ది అంతేకాక మీ ఏమరుపాటువల్ల మధ్యలో ఏ వస్తువులని జాగ్రత్తపరుచుకొనే ప్రమాదం కూడా ఉంది ఉద్యోగాలలోనున్నవారు తమ పై అధికారుల మెప్పును పొందడానికి నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది మీ వృత్తి వ్యాపారాలలో ఏర్పడుసమస్యలు ఎదురౌతూనేవున్నా వాటిని ఏదోరీతిగా పరిష్కరించి వెనుకకు తగ్గుతారు డబ్బునకు కొంత యిబ్బంది తప్పకపోవచ్చు

మీనం

(పూర్వాభాద 4, ఉత్తరాభాద రేవతి మార్చి 15- ఏప్రిల్ 14మధ్య పుట్టినవారికి)

ఇతరకాలమూ సరుకోళ్ళుగా ఉన్నవారు తమకు నచ్చనుద్యోగాన్నో వృత్తినో లేపక్షే వీలున్నది వ్యాపారంలో అభివృద్ధికై కొందరు కొత్తవారిని భాగస్వాములుగా చేర్చుకొనే సూచనలున్నాయి బంధుగురువారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు బాలాభాగం విజయవంతంకాగల్గుతాయి ఈ విషయంలో వున్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి కోర్టువ్యవహారాల్లో మీకు విజయంలభిస్తుంది. ఆర్థికంగా ఎటిలోపమూ వుండదనే చెప్పవచ్చు తలపని తలంపుగా మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందడంవల్ల మీ నిలువలు వృద్ధి చెందుతాయి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు

ఆర్.టి.సి వర్క్‌షాప్‌లో అగ్ని ప్రమాదంపై తొలి నివేదిక

వెంటనే అందచేయాలని మంత్రి ఉత్తర్వు

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాదు జనవరి 18

ఆర్. టి సి వర్క్ షాప్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం గురించి రెండువారాల ప్రభుత్వానికి పాత్ర మీ రిపోర్టును అందచేయవ సినదిగా రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అధికారులను రవాణా మంత్రి జె బొక్కారావు కోరారు.

ఆ అగ్ని ప్రమాదంలో ఎదు లక్షల రూపాయల విలువ గల సేవ్రరు ఇతర సామగ్రి ధ్వంసమైంది జరిగిన నష్టాన్ని మదింపు చేయడానికి ఆర్ టి సి అధికారులు సోర్సు వర్క్‌షాపునకు సంబంధించని అధికారుల బృందాన్ని నియమించారు పోలీస్ నేరపరిశోధక అధికారులు ఈ అగ్నిప్రమాదం యాదృచ్ఛికంగా జరిగినదా లేక విధ్వంసకాండ అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు

ఈ అగ్ని ప్రమాదాన్ని పురస్కరించుకొని బైరామల్‌గూడ వ్యాపారుల దుకాణాలపై పోలీసులు దాడిచేసి మూడు వేల పాత టైర్లను సీలు చేసారు ఇవి వారు వేలంలో కొనినవో లేక ఇతర పక్రమార్గాల ద్వారా సంపాదించినవో దర్యాప్తు చేస్తున్నారు

కొన్ని సంవత్సరాలుగా వర్క్‌షాప్ లెక్కల ఆడిట్ జరగలేదని ఇటీవల జరిగిన ఆడిట్‌లో కొన్ని లెక్కలు సరిగా లేవని కొన్ని పెరు మాయంకావడంగురించి దర్యాప్తు చేయడానికి ఒక అధికారిని నియమించారని ఈరోగా ఉనెం 18న అగ్ని ప్రమాదం సంభవించడం కొన్నివర్గాలలో అనుమానాలు ఏర్పడటానికి కారణమైందని తెలుస్తున్నది

సారంగపూర్, ఇటిక్యాల గ్రామాలలో పన్ను వసూళ్లు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 18

జగిత్యాల పంచాయతీ సమితిలోని సారంగపూర్, ఇటిక్యాల గ్రామ పంచాయతీలు నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలు చేసాయి

సమితిలోని 57 గ్రామాలలో నూటికి నూరుపాళ్లు పన్ను వసూలు చేసిన పంచాయతీలలో ఇవి ప్రథమ స్థానం ఆక్రమించాయి.

ఆకాశవాణి

సోమవారం 20-1-1975

హైదరాబాద్ -ఎ

ప్రసారము 1

ఉ 6-00వందేమాతరం6-02మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి సంజని 6-40 మా కమకావళి 6-45 పొలం పనులు 6-55 జిల్లావార్తలు ఉత్తరం 7-00జాతీ సమ్మేళనం 7-15సంస్కృత పరిచయము 7-30 సంగీత సుధ 7-40 వాంతియ బాలురు7-45 భక్తిసిమ 8-20 పచ్చతోరణం 8-25 టి టి సీత 9-00 సంస్కృతములో వార్తలు 9-05 వార్తలు 9-10 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 11-45 ఉన్నత పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-00 సంగీత సుధ 12-20 హిందీ పాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 భక్తిసిమ 1-25 పాడి పంట 1-30 నారీ నారీ భూపతం వియోగి 1-69 వార్తా పరిజ్ఞానసూచన 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 5-30 సి మురళత్మ 5-05 పాంతియ బాలురు 5-15 ఆరాలోబారులు 6.25 సానికి పకలలు 6-30 గామలక్ష్మి 6-55 మాటా ముత 7-15 ఇల్లూ లాలి 7 40 సిద్ధ సమాచారం 7.45 మీరుకోరిన పాటలు 8-15 టి. జి సిత 9-15 కాస్త కవితలు గణపతిముని ప్రసంగం 9-30 వార్తలు 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ -బి

ప్రసారము 1

ఉ 6-30 వందేమాతరం మంగళధ్వని 6-40 ఈశ్వరి అలతేరోనాయువ కాలి 7-05 లలిత సంగీతం 7-20 ఉషాలోకం చిత్రసీమ 7-50 పాదమిక పాఠశాలలకు 8-10 హిందూసానీ సంగీతం 8-25 ఫిల్మిగానే 9-00 చందామామ స్పేస్, సారంగి 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 1-45 వాద్య సంగీత 2-00 చందామామ స్పేస్: సారంగి 2-20 ఫిల్మిగానే 2-30 మరాటీ కార్యక్రమము 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా యువకాలు 5-30 కర్ణాటక సంగీతం 5-10 పాశ్చాత్య సంగీతం6-40 భక్తిసిమ 7-05 కరాటకి సంగీతం 7-20 మణిమంజరి 8-05 కమల్‌సింగ్ మల్లికా 8-25 శాస్త్రీయ సంగీత 8-35 సుగం సంగీత 9-00 చందామామ స్పేస్, సారంగి 9-30 వైరంగ్ ఉర్దూలో కార్యక్రమం 10-30 ప్రసార సమాప్తి

తంతితపాలా సిబ్బంది కోర్కెల పరిశీలన

న్యూఢిల్లీ జనవరి 18 (పి టి ఐ)

తంతి తపాలా శాఖ సమస్యలను ఉద్యోగ పరిస్థితులను నిన్నటివారమంతటలో కౌన్సిల్ సమావేశంలో సమీక్షించారు

ఆర్థిక సిబ్బందులు, దివ్య వసరులపై పరిజ్ఞానాలు ఉన్న సిబ్బందిసిబ్బందుల నివారణకు సబ్జెక్టుకోర్కెలను తీర్చడానికి తాము కృషిచేయగలమని కమ్యూనికేషన్స్ మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ హామీ ఇచ్చారు

మంత్రి తపాలా బోర్డు చైర్మెన్ ఎన్ వి షెనాయ్ ఈ శాఖకై ఏర్పరచిన సమన్వయ పథకాల వ్యవస్థ పయోజనకరంగా పని చేస్తున్నదని అన్నారు సిబ్బంది నాయకులు గంగవీరసింగ్ మాట్లాడుతూ సమరశీల పెంచడంలో సిబ్బంది పూర్ణ సహకారాన్ని ఇవ్వగలదని హామీ ఇచ్చారు

నిజామాబాద్‌లో నేడు వేతన స్థంభన వ్యతిరేక సదస్సు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు జనవరి 18

వేతన స్థంభన ఆర్డినెన్సుకు వ్యతిరేకముగా కార్మికవర్గ ఆందోళనను ఉధృతపరచిన అవసరాన్ని గురించి నిజామాబాద్‌లోని కార్మిక సంఘాలైన బ్యాంకులు, బీడీ, రైల్వే పద్దుల్ల మొదలగు పరిశ్రమల సిబ్బంది సంఘాల పతినిధులు కలసి ఉమ్మడి సమస్యలపై సంఘటితముగా పోరాడుటకు "నిజామాబాద్ జిల్లా ఆల్ లేబర్ యూనియన్ కౌన్సిల్" అను పేరు ఒక కౌన్సిల్‌ను ఏర్పాటుచేసుకొని ఈ కౌన్సిల్ ఆధ్వర్యాన 19వ తేది (ఆదివారం మధ్యాహ్నం తిలక్ గార్డన్ లో "వేతన స్థంభన వ్యతిరేక సదస్సు" జరపాలని నిర్ణయించారు

జడ్చర్ల ఆదర్శ విద్యా సాంస్కృతిక శిక్షణ సమితి

జడ్చర్ల జనవరి 18

జడ్చర్లలోని ఆదర్శ విద్యా, సాంస్కృతిక శిక్షణ సమితికి ఈ కిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

అధ్యక్షులు కె శంకర్ (అధ్యక్షుడు) కె రాజగోపాల్ కార్యదర్శి) కె. మనోహర్ (కోశాధికారి) కె వసంతకుమార్, ఎం వాగేశ్వర్ (సభ్యులు).

రైతులకు స్వల్పవ్యవధిలో రుణాల మంజూరు

బ్యాంకులకు పాయ్ సూచన

బెంగుళూరు, జనవరి 18 (పి టి. ఐ)

రైతులకు అతి తక్కువ సమయంలో రుణాలు అందే విధంగా బ్యాంకులు తమ నిబంధనలను సులభతరంచేసుకోవాలని, శాస్త్రీయ పద్ధతిలో రుణాలు మంజూరు చేయాలని కేంద్ర పరిశ్రమలు, పౌరసరఫరాలు, సహకారశాఖల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న ఇక్కడ సూచించారు

దేశంలోని అన్ని గ్రామీణ అభివృద్ధి బ్యాంకుల మూడు రోజుల సదస్సు ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా సూచించారు.

రైతులు ఉత్పత్తి కార్యక్రమాల కోసమే ఎప్పుడు అప్పు అడిగినా కాదనకుండా రుణ సౌకర్యం కల్పించాలని శ్రీ పాయ్ బ్యాంకులను కోరారు.

రైతులలో సన్నకారు రైతులు సంఖ్య అధికం కాబట్టి వారి అవసరాలు తీర్చడానికై ప్రత్యేక పథకాలను సిద్ధంచేసి సంఘం శక్తిపై ఆధారపడేవిధంగా వారికి తోడ్పడాలని ఆయన భూమి అభివృద్ధి బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు

కర్ణాటక గవర్నర్ సుఖాడియా సదస్సు పాల్గొంటారు

కేంద్ర కంపెనీ వ్యవహారాలు, న్యాయశాఖ సహాయ మంత్రి డాక్టర్ సరోజినీ మహిషి అధ్యక్షత వహిస్తారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రిగా పదవీస్వీకారానికి అబ్దుల్లా సంసిద్ధత?

చర్చలు తుది ఘట్టంలో ఉన్నాయని అఫ్జల్ బేగ్ ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 18 పి టి ఐ.)

కాశ్మీర్ భవితవ్యంపై షేఖ్ అబ్దుల్లాకూ కేంద్రానికీ మధ్య జరిగిన చర్చలు తుది ఘట్టంలో ఉన్నాయని అఫ్జల్ బేగ్ ప్రకటించారు. కాశ్మీర్ భవితవ్యంపై షేఖ్ అబ్దుల్లాకూ కేంద్రానికీ మధ్య జరిగిన చర్చలు తుది ఘట్టంలో ఉన్నాయని అఫ్జల్ బేగ్ ప్రకటించారు. ఆయన అనుచరుడు మీర్జా అఫ్జల్ బేగ్ మాత్రం చర్చలు తుది ఘట్టంలో ఉన్నాయన్నారు.

ఇటీవల జరిగిన చర్చల పరిణామం గురించి ఒక్క మాటకూడా అయినకు తెలియదు. కాని అభిజ్ఞవర్గాలు చెబుతున్నదాన్నిబట్టి రాష్ట్రపతి పాలన ఎత్తివేసి ప్రభుత్వ ఏర్పాటుకానికి ముందే షేఖ్ అబ్దుల్లా రాష్ట్రపతిపాలన అధికారాన్ని చేపట్టవచ్చు

ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ కాసిం షేఖ్ అబ్దుల్లాకు అవకాశం కల్పించడానికి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారు అయనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉండేటు చూడగలనని కూడా ఆయన అన్నారు. కేంద్రానికి షేఖ్ అబ్దుల్లాకూ రాజీకుదుర్చడం ఆయన కీలకపాత్ర నిర్వహించారు.

వేవనల్ కాన్ఫరెన్సును పునరుద్ధరించి అందులో కాంగ్రెసు పెనెల్ ఘంటుకు స్థానం కల్పించాలన్న షేఖ్ సూచనను తోసిపుచ్చారు పైగ సెటు ఘటును కాలక్రమేణా రద్దు చేసారు ఎటు సభ్యులను కాంగ్రెసులో చేర్చుకొంటారు.

షేఖ్ అబ్దుల్లా ఇప్పుడు 1953 సంవత్సరానికి పూర్వపు పరిస్థితిని పునరుద్ధరించాలని పట్టుదల వహించడం లేదు ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయాలని కూడా ఆయన ఇప్పుడు కోరడంలేదు నిర్వాచక కార్యక్రమానుసారం ఎన్నికలు 1977లో జరుగుతాయి.

గత వారం షేఖ్ అబ్దుల్లాతో మాట్లాడిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ అనుచరులతో కూడా సమాలోచనలు జరిపారు ప్రధాని సమాలోచనలు జరిపిన వారిలో శ్రీయుతులు మీర్ కాసిం, డి పి ధార్, డాక్టర్ కరణ్‌సింగ్ ఓమ్ మెహతా ఉన్నారు

అమ్మా అయిపోతున్న షేఖ్ చర్చల సరళిపై వ్యాఖ్యానించ నిరాకరించారు. ఆయన అనుచరుడు మీర్జా అఫ్జల్ బేగ్ మాత్రం చర్చలు తుది ఘట్టంలో ఉన్నాయన్నారు.

మహబూబ్‌నగర్‌లో చౌక దుకాణాలకు కోటా హెచ్చింపు

మహబూబ్‌నగర్, జనవరి 18

చౌకదుకాణాలకు ఆహార ధాన్యాలకోటా పెంచుతామని మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టర్ పత్రికావిలేకరుల గోష్ఠిలో పకటించారు ఏకాసు కాయ గలవారికి కూడా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తామని ఆయన చెప్పారు.

ఇక్కడి మున్సిపల్ దుకాణాల్లో 15, 16 నెంబరు దుకాణాలత్వరలో సూపర్ బజారు నెలకొల్పుతామని ఆయనచెప్పారు.

విద్యార్థి యువజన సదస్సు 5వ తేదీనే నిర్వహణ

సికింద్రాబాద్, జనవరి 18

వచ్చే నెల 18వ తేదీన నిర్వహించాలని తొలుత నిర్ణయించిన తెలంగాణా విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరావు తెలియజేసారు. శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ వారంలోనే ఇక్కడికి వస్తున్నట్లు తెలిసినందువల్ల తేదీని ముందుకు మార్చుకున్నామని, జయప్రకాశ్ విధానాలను తాము బలపర్చడంలేదనీ ఒక ప్రకటనలో తెలియజేసారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు సర్వతోముఖంగా ప్రగతికరమైన వార్త

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు కొత్తగూడెం థెర్మల్ పవర్ స్టేషనుకు రెండు 110 MW సెట్లను సమర్పిస్తున్నారు. అత్యల్ప కాలములో రాష్ట్రప్రజ వినియోగానికి విద్యుచ్ఛక్తిని పరిశ్రమలకు ఉత్తేజకర విద్యుచ్ఛక్తిని, గ్రామములకు తోటలకు పొలాలకు విద్యుచ్ఛక్తిని ఆంధ్ర ప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డువారు సాధించినందులకు వారిని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు అభినందిస్తున్నారు.

కొత్తగూడెంలో ఈ రెండు 110 MW సెట్ల పారంభముతో ఆంధ్ర ప్రదేశ్ లో మొత్తము విద్యుజ్జనకశక్తి 88 MW వరకు పెరుగుతుంది.

ప్రత్యేక ప్రదేశంలో అతి శీఘ్రంగాను, సర్వతోముఖంగాను అభివృద్ధిని పొందుటకు ఈ యోజన అతి ముఖ్యమైనది. కొత్తగూడెంనుండి తోటలకు వ్యవసాయరంగాలకు, ఫ్యాక్టరీలకు ఆయాప్రదేశాలలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి ప్రసరిస్తుంది. దీని ఫలితంగా అతి శీఘ్రమైన పారిశ్రామిక పరివర్తన, గ్రామీణ విద్యుదీకరణ, ఆత్యాధునికమైన వ్యవసాయ విధానాల అనుసరణ జరుగుతుంది.

సంతోషకరమైన ఫలితము: ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి సౌభాగ్యవంతమైన భవిష్యత్తు!

సింగరేణి కాలియర్స్ బొగ్గుగని ప్రదేశంలో స్థాపితమైన కొత్తగూడెం థెర్మల్ పవర్ స్టేషను ఒక ముఖ్య కేంద్రము. ప్రాజెక్టు ప్రదేశానికి చేరువగా శక్తికి ఆధారమగు బొగ్గుగనులుండుటచేత విద్యుచ్ఛక్తిని జనింపచేయడానికి ఆదర్శవంతమైన ప్రదేశంలో ఇది నిర్మాణం కావింపబడినది.

ఆంధ్ర ప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డువారి, ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రణాళికాబద్ధమైన ఈ సూపర్ థెర్మల్ పవర్ స్టేషను పెద్ద పెద్ద పవర్ స్టేషనులలో ప్రప్రథమైనది ఇంకా పూర్తిగానున్నవి విజయవాడ, భద్రాచలము, రామగుండము ప్రణాళికలు.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు ఈ పణాళికకు సహకరించగలిగి నందులకు గర్వించుచున్నారు

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వారి పవర్ ప్రాజెక్టుల విభాగము అత్యావశ్యకమువహించి నిర్మించిన ప్రప్రథమమగు థెర్మల్ పవర్ కేంద్రము ఇది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వారి అనేక ఇతర సంస్థల సహకారాన్ని ఈ విభాగము అందుకుంది. ఉదాహరణకు, టర్బైనులు, జెనరేటర్లు, పీడన పంపులు మొదలైనవి హైదరాబాదు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు సరఫరా చేసినవి. తిరుచి సంస్థ బాయిలర్స్‌ను ఇంతేగాక భోపాలు సంస్థ 125 MVA జెనరేటర్లు, మరియు 220 KV విద్యుచ్ఛక్తిని పొటెంషియల్ ట్రాన్స్‌ఫార్మార్లను సరఫరా చేసినది. ప్రప్రథమంగా 110 MW సంస్థను, ప్రప్రథమమైన రీహీటు బాయిలరు పూర్తిగా భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వారిచే తయారుకావింపబడి స్థాపించబడి పనిచేయించబడుచున్నది అనేది నంతోషకరమైన వార్త.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డువారు అత్యల్పకాలంలో సాధించిన మన విజయానికి అభినందిస్తూంది. దీనిను, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారికి అధిక సామర్థ్యానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజల వినియోగానికి అధికంగా విద్యుచ్ఛక్తిని కలిగింపజేయుగలరని ఆశిస్తున్నారు.

BHEL NEW DELHI

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
18-20 కస్తూర్బాగాంధి మార్గ్, న్యూఢిల్లీ 110 001

దేశ సౌభాగ్యానికి శక్తి

SAA/BHEL/1614 TEL

Printed by K. R. Pattabhiram B.A.for the Proprietor of The Deccan Chronicle Press. 36 Sarojini Devi Road. Secunderabad Managing Editor and Publisher K. R Nanda-gopal L.M.E.E. Editor Gora Sastry